# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

గురువారం 06, నవంబర్ 2025 16 పేజీలు





భక్తజన సంద్రంతో పులకించిన

## గోదారమ్మ

**వందలాది మంది పుణ్యా స్నానం ఆచరించిన భక్తజనం**

**అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు కావలసిన యంత్రాంగం**

**శోభాయమానంగా గోదావరి నదీ హారతి**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

2వ పేజీలో...



# హర హర మహాదేవ

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. దేవాలయాల ప్రాంగణంలో భక్తి, వైభవం నిండిన వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం దీపాలతో, పూలతో అలంకరించబడగా, స్వామి శరణం నినాదాలతో భక్తులు ఆలయాన్ని మార్మోగించారు.

వివరాలు లోపలి పేజీల్లో...



2వ పేజీలో...

## ఎస్ అండ్ పిసిలో అధికారుల..

# ఒంటెద్దు పోకడలు

కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త:

ఒకటి కాదు... రెండు కాదు... 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణ కోసం... సంస్థలో ఎలాంటి చోరీలు జరగకుండా ఉండేందుకు సంస్థకు సంబంధించిన అన్నిటిపై నిఘు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించే ఎస్ అండ్ పి సి విభాగంలో అధికారుల ఒంటెద్దు పోకడలు ఎక్కువవుతున్నాయి. ఇష్టారాజ్యంగా ఎస్ అండ్ పిసి శాఖలో ఉద్యోగ నియమకాలు చేపట్టడం, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ప్రవర్తించడంతో కింది సాయి సిబ్బంది అధికారుల

**ఇష్టానుసారంగా ఉద్యోగ నియామకాలు**

**నిబంధనలు మాకు వర్తించవు అంటున్న అధికారులు**

**పక్క నియోజవర్గ నేత సిఫారసులు**

**మితిమీరిపోతున్న యూనియన్ నాయకుల పెత్తనం**

**నిద్రావస్తలో విజిలెన్స్ వ్యవస్థ పై**

**అధికారులు చెప్పిందే మేము చేశాం అంటున్న ఎస్ఓ**





2వ పేజీలో...

# దొరికినంత దోచుకో

## దోచుకుంది దాచుకో

**జోరుగా ఇటుక మాఫియా**

**రెట్టింపు రేట్లతో విక్రయం**

**అంతా మామూళ్ల మహిమ**

**ఇందుగలదందు సందేహం లేదు, ఏ శాఖలో చూసినా అదే వ్యవహారం**

**మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం**

అశ్వాపురం, ప్రభాతవార్త

అశ్వాపురం నుండి హైదరాబాద్ వరకు రవాణా అయ్యే అశ్వాపురం మండలం లో తయారయ్యే ఇటుక చాలా ఫేమస్. సుదూర ప్రాంతాల నుండి ఏరికోరి ఎంచుకొని ఇక్కడ ఇటుకను గృహాలు నిర్మించుకునే ప్రజలు,బిల్డర్లు వాడుతారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లులు ప్రజలకు

## బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

**ముగ్గురు మావోయిస్టుల మృతి**

16లో..

# ఎస్ అండ్ పిసి లో అధికారుల ఒంటెద్దు పోకడలు

## (మొదటి పేజీ తరువాయి..)

తీరును ఎండగడుతున్నారు. సింగరేణి సంస్థలు ఏది జరిగినా పక్షపాతం ఉండదు... అర్హత ఉన్నవారికి కచ్చితంగా అవకాశాలుంటాయని... ఉన్నతాధికారులు చెప్తుంటే ఇక్కడ మాత్రం యూనియన్ నాయకుల పెత్తనం మరి మితిమీరి పోతుంది. అధికార పార్టీ నాయకులమని పక్క నియోజకవర్గ వర్గానికి చెందిన నేతలు కూడా సిఫార్సులు చేయడంతో వారు చెప్పిన వారికి మాత్రమే ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇదేమిటని అడిగితే మాకు నిబంధనలు వర్తించవు మాకు నచ్చినట్లే మేము చేస్తామంటూ అధికారులు సమాధానం ఇవ్వడం మరి విడ్డూరాన్ని కలిగిస్తుంది. మేమేం చేసేది ఉన్నతాధికారులకి చెప్పి చేస్తున్నాం అంటూ సదరు అధికారులు చెప్పడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### ఎస్ అండ్ పిసి లో అధికారుల ఒంటెద్దు పోకడలు...

సింగరేణి సంస్థలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలంటే వివిధ శాఖల పరంగా పలు రకాల నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ మాకు పట్టవు అన్నట్టుగా కొత్తగూడెం కార్పొరేట్ ఎస్ అండ్ పిసి విభాగం అధికారులు వ్యవహరించటం కార్మికులను విస్మయానికి గురిచేస్తుంది. ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ నియామకాలు చేపట్టాలంటే రన్నింగ్ మరియు మెడికల్ టెస్టు నిర్వహించాల్సి ఉండగా కేవలం కొంతమంది యూనియన్ నాయకులు, రాజకీయ నేతలు ఆదేశాలకు తలొగ్గి నిబంధనకు అధికారులు తిలోదకాలు వదులుతున్నారు.

### నిబంధనలు మాకు వర్తించవు అంటున్న అధికారులు

గత రెండు నెల క్రితం చేపట్టిన నియామకాల్లో ఎటువంటి ముందస్తు నోటిఫికేషన్ జారీ చేయకుండా ఉన్నతాధికారులు చెప్పారంటూ తమకు నచ్చిన యూనియన్ నాయకులకు మరియు పక్క నియోజకవర్గ రాజకీయ నేతకు కట్టబెట్టిన వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సుమారు పదిమంది కొత్త సెక్యూరిటీ గార్డులను కాంట్రాక్టర్ ద్వారా నియమించుకొని ఎస్ అండ్ పిసి లో ఉన్న ఒకరిద్దరు అధికారులకు డబ్బులు దండుకున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా తీసుకున్న పదిమందికి ఎటువంటి పరుగు పోటీలు నిర్వహించకుండా యదేచ్ఛగా తమకు నచ్చిన వారికి ఉద్యోగాలు కేటాయిస్తున్నారు.

### పక్క నియోజవర్గ నేత సిఫారసులు...

ఈ నియామకాల్లో స్థానికులను కాదని కొత్తగూడెం నియోజవర్గానికి ఆనుకొని ఉన్న పక్క నియోజకవర్గం నేత అధికార పార్టీ పేరు చెప్పి మూడు ఉద్యోగాలు తమకు ఇవ్వాలని కోరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నేత ఒక్కొక్క అభ్యర్థుల వద్ద నుండి లక్షన్నర నుంచి రెండు లక్షలు వసూలు చేసి నియామక పత్రాలు అందజేసినట్టు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ పేరు చెప్పి అధికారులను బెదిరించి తాను చెప్పిన వారికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బెదిరిస్తున్న పక్క నియోజకవర్గ నేత ఎవరు అనే విషయంపై కార్మికుల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.

### మితిమీరిపోతున్న యూనియన్ నాయకుల పెత్తనం

అంతేకాక కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ఉన్న రెండు యూనియన్ లు అధికార పార్టీ కి అనుసంధానం గా పనిచేస్తున్నాము, గత ప్రభుత్వంలో వారికి అనుసంధానంగా ఉన్న యూనియన్లకు సహకరించినట్టుగా ఇప్పుడు మీరు మాకు సహకరించాలని అధికారుల పై ఒత్తిడి తెస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐ ఎన్ టి యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి ఒక ఒక నాయకుడు కనీసం తాను చెప్పిన ఒక్క వ్యక్తికైనా ఉద్యోగం ఇవ్వాలని అధికారులపై చిందులు వేసినట్టు.ఎస్ అండ్ పిసి లో గుసగుసలు వినపడుతున్నాయి. సదరు నాయకుడు ఆశావహుల వద్దనుండి డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అదే బాటలో మరొక యూనియన్ నాయకుడి వ్యవహార శైలి నీ చూసి అధికారులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

### రోజురోజుకు మితిమీరిపోతున్న ఆగడాలు...

ఇదిలా ఉంటే సెక్యూరిటీ విభాగంలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ఉన్నతాధికారుల మెప్పుకోసం తన తోటి సెక్యూరిటీ గార్డులను విపరీతంగా వేధిస్తున్నాడని సెక్యూరిటీ గార్డు ఆరోపిస్తున్నారు. తనకు నచ్చిన వాళ్లకు నెలకి సుమారు 35 మాస్టర్ వరకు ఇస్తున్నాడని అతని పై ఆరోపణలు వెల్లడవుతున్నాయి. తనకు సన్నిహితంగా ఉండే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ వద్ద నుండి బీరు బిర్యాని వసూలు చేస్తూ వాళ్లకు అధిక మాస్టర్లు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ జరిపి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు సమానంగా మాస్టర్లు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ గాడ్స్ కోరుకుం టున్నారు. అడ్డదారిలో ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయంపై ఎస్ అండ్ పి సి కార్పొరేట్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ నీ వార్త ప్రతినిధి వివరణ కోరగా... తాము ఏ తప్పు చేయలేదని ఉన్నతాధికారుల సూచన మేరకే విధులు నిర్వహిస్తున్నామని వారు చెప్పిన విధాన పరంగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని వివరించారు.

### నిద్రావస్తలో విజిలెన్స్ వ్యవస్థ...

సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలన కోసం పటిష్టంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయగా అవినీతి, అక్రమాలు తమ కళ్ళకు కనబడడం లేదు అనే విధంగా విజిలెన్స్ అధికారులు వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సింగరేణి సంస్థ అన్ని విభాగాలలో విజిలెన్స్ అవగాహన సదస్సులు పేరుకే నిర్వహించడం తప్ప శాఖా పరంగా ఎటువంటి చర్యలు చేపట్టరు అనేది కార్మికుల్లో బలంగా నాటుకుపోయిన విషయం. సింగరేణి సంస్థలో జరిగే అవినీతి అక్రమాలపై నిగా పెట్టి పసిగట్టాల్సిన అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర విడనాడి సంస్థ మనుగడకు తోడ్పడాలని కార్మికులు వేడుకుంటున్నారు.

# భక్తజన సంద్రంతో పులకించిన గోదారమ్మ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం గోదావరి నది తీరం బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్త జనసంద్రమైంది. వందలాదిమంది భక్తులు తెల్లవారుజామునే పవిత్ర గౌతమీనది పుణ్యస్నానం ఆచరించారు.కార్తీక దీపాలను వెలిగించారు. సమీప శైవక్షేత్రాల వద్ద భక్తజనం బారులు తీరారు. పూజలు అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉపవాస దీక్షలను ఆచరించారు. ప్రధానంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. అర్చకస్వాములు స్వామివారికి రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు.. "మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది." అదేవిదంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరి నది తీరం వద్ద భక్తులు పుణ్య స్థానం ఆచరించే తరుణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. గజ ఈతగాళ్లకు విధులు కేటాయించి గోదావరి నలువైపులా గస్తీకాయించారు.

### శోభాయమానంగా గోదావరి నదీ హారతి

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని అర్చకస్వాములు అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్చరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం గోదావరి నది తీరం వద్ద భద్రాచలం పట్టణ సిఐ నాగరాజుతో కలిసి కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దొరికినంతా దోచుకో

## (మొదటి పేజీ తరువాయి..)

మంజూరు చేయటంతో ఎన్నడూ లేనంత డిమాండ్ ఇటుక కు పెరిగింది.ఇదే అదనుగా భావించిన ఇటుక బట్టీల నిర్వాహకులు ఇటుక రేట్లను అమాంతం పెంచడంతో ఇటుక రెట్లు చుక్కలనటితున్నాయి. ఇందిరమ్మ ఇల్లులు నిర్మాణాలు జరుగుతుండటంతో నిర్వాహకులు లాటరీ లో జాక్ పాట్ తగిలినట్లు ఒక్క సీజన్ లోనే అధిక రేట్లకు విక్రయం జరిపి కోటీశ్వరులవుతున్నారు. కానీ కొనుగోలు దారులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,పేద మధ్యతరగతి ప్రజలు మాత్రం అధిక భారం పడి కుదేలవుతున్నారు.ఇప్పుడు ఇటుకకు ఉన్న డిమాండ్ కారణంగా ఇదే అవకాశంగా భావించి దొరికినంతా దోచుకుంటున్నారు.ఈ ఇటుక బట్టీలు చిన్నపాటి ఇండస్ట్రీని,ఫ్యాక్టరీ లను తలపిస్తున్నాయి. ఇటుక బట్టీ నిర్వహించటానికి అనేక రకాలైన అనుమతులు అవసరం.ముందుగా బట్టీలు నిర్వహించే స్థలం కొరకు రెవిన్యూ శాఖ నుండి,అనుమతుల కొరకు గ్రామ పంచాయతీల ,మండల పరిషత్ అధికారుల నుండి,ఇటుక లు తయారు చేయటానికి మైనింగ్ శాఖ నుండి,పనిచేసే కార్మికుల కొరకు కార్మిక శాఖ నుండి,కరెంటు కొరకు విద్యుత్ శాఖ నుండి,ఇటుక కాల్చటానికి ఉపయోగించే కలప కొరకు అటవీ శాఖ అధికారుల నుండి ఇలా సంబంధిత శాఖల నుండి అనుమతులు పొంది వీటిని నిర్వహించాలి.కానీ ఒక్కటంటే ఒక్క అనుమతి కూడా సంబంధిత శాఖల నుండి లేకుండా కోట్ల రూపాయల వ్యాపారం ఏ విధంగా జరుగుతుంది అనేది ఆ పెరుమాళ్ళకే ఎరుక,వందల కోట్ల రూపాయల వ్యాపారం కళ్ళ ముందు అనధికారం గా నడుస్తున్నా ఏ శాఖా అధికారి కూడా స్పందించక పోవటం గమనార్హం.పైగా ఈ బట్టీలు అన్నీ ఏజెన్సీ ప్రాంతాల్లోనే నిర్వహిస్తున్నారు. అశ్వాపురం మండలంలో తుమ్మలచెరువు, కొరెంవారి గుంపు బి.జి కొత్తూరు,గొల్లగూడెం, జగ్గారం పంచాయతీ పరిధిలో ఇటుక బట్టీల నిర్వహణ జరుగుతున్నది. మొత్తంగా ఈ వ్యాపారం ఆనదికారకంగా నిర్వహిస్తూ అధికారులకు ముడుపులు అప్పజెప్తూ కోట్లలో వ్యాపారం చేస్తూ ప్రజల ఆదాయానికి పంచాయతీల ఆదాయానికి గండి కొడుతున్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు నిర్వాహకులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తూ కోట్లు కొల్లగొట్టేస్తున్నారు.అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని విలువైన సాగు భూములను,చెరువులను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా మాఫీయాను తలపిస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో వారికి ఇటుక వ్యాపారం బంగారు వ్యాపారంగా మారింది.నిర్ణీత ధర అంటూ ఏమీ లేక పోవడంతో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు.ఒక ట్రాక్టర్ లో పట్టే 2000 ఇటుక గతంలో 9000 ఉండగా ఈ రోజు 18000 రూపాయలకు విక్రయించడంతో మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జంకుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చేది ఐదు లక్షల రూపాయలు అయితే ఈ ఐదు లక్షలు ఇటుకకు కట్టిన మేస్త్రికే సరిపోతున్నాయి. ఆ రకంగా ఇటుక రేట్లు రెట్టింపైనాయి. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తున్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేక పోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ మారుమూల గ్రామాల్లోను ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్న అధికారులు మాములుగానే తీసుకుంటున్నారు.మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు ఏ ఒక్కదానికి అధికారిక అనుమతులు లేవని అధికారులు పేర్కొంటున్నారు. అలాగే ఇవి వెదజల్లే కాలుష్యం, బూడిద దుమ్మూ ధూళి తోబట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా.. ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్, విద్యుత్, లేబర్, ఫారెస్ట్, మండల పరిషత్ అధికారుల అనుమ తులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది.అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరి కొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోను నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలకు నిప్పంటించడంతో చుట్టుపక్క గ్రామాలకు ముప్పు పొంచి ఉంది. ప్రక్కన ఉన్న అటవి ప్రాంతం నుంచి యథేచ్ఛగా కలపను తరలించి ఇటుక బట్టీలను కాల్చుతున్న అధికారులకు పట్టింపే లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. విలువైన అటవి సంపదను ఇటుక బట్టీలకు తరలిస్తూ బూడిద చేసేస్తున్నారు. అటవీ ప్రాంతం, చెరువులు, కాల్వలకు సమీపంలో బట్టీలను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొట్టేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయాల్టిని ఎగవేస్తూ లక్షల రూపాయల ఆదాయాన్ని వెనుకేసుకుంటున్నారు. అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందా అనే అనుమానమూ లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్‌శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు పొందిన తర్వాతనే విద్యుత్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి మాముళ్లతో ఎర వేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా లక్షల రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో అక్రమ విద్యుత్ వాడకానికి అడ్డూఅదుపే లేకుండా పోతుందన్న విమర్శలున్నాయి. కొంత మంది రైతులు ఇటుక బట్టీల యజమానులు అక్రమ విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల బాల కార్మికులు కూడా ఇటుక బట్టీలలో కార్మికులుగా మారి పని చేస్తున్నారు. మండలం లో దాదాపుగా 60 నుండి 70 వరకు ఇటుక బట్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఒక్కో బట్టి యజమాని ప్రతి నెల రూ.2వేల నుంచి రూ.5వేల వరకు అధికారులకు ముట్టుచెప్తున్నట్లు సమాచారం.ఇంత జరుగుతున్న వీటిపై చర్యలు ఎందుకు లేవని ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,మండల ప్రజలు కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో కోలాట బృందానికి నగదు బహూకరణ.!!

### కార్తీక పౌర్ణమి సందర్భంగా గజ్జల పూజ కొరకు సహాయం.!!

*తిరుమలాయపాలెం, నవంబర్ 05(ప్రభాత వార్త)*

కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీ ్మ దేవిని పూజించడం వల్ల అమ్మవారి అనుగ్రహం ఉంటుందని భక్తుల నమ్మకం. అంతేకాదు ఇదే సమయంలో కొన్ని ప్రత్యేక వస్తువులను దానం చేయడం వల్ల సిరి సంపదలు వస్తాయని కూడా నమ్ముతుంటారు. నిన్న జరిగిన కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారి అనుగ్రహం ఉంటుందని నమ్మకంతో కోలాట



బృందానికి వారి అలంకరణ వస్తువుల కొరకు రూ.30,000/ వేల రూపాయలు నగదును బహువ ానంగా అందజేశారు. ఎలువారిగూడెం గ్రామలోని ముగ్గరు నాయకులు. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామానికి చెందిన 20 మంది మహిళ బృందానికి కోలాటంలో నిపుణుడైన మహేష్ ఆధ్వర్యంలో వారికి ఆట నియమాలను, అడుగుల కదలికలను, లయలను నేర్పించారు. అనంత జరిగే గజ్జ కట్టు పూజ కార్యక్రమం కోసం కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం వారికి ఏలువారిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి మరియు ఎల్మా రెడ్డి అశోక్ రెడ్డి, మద్దికుంట్ల యమునా రెడ్డి వీరు ముగ్గురు కొత్తగా నేర్చుకున్న 20 మంది కోలాట బృందంతో పాటు గతంలో నేర్చుకున్న బృందానికి రూ. 30,000/ వేల నగదును బహుమానంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమ సందర్భంగా ఏదో ఒక మంచి పని చేయడం వల్ల లక్ష్మీ ్మదేవి సంతోషిస్తుందని, మనకు కూడా సంతోషాన్ని కలిగి స్తుందని, పండగ రోజున ఏదో ఒక మంచి చేయాలనే ఉద్దేశంతో కోలాట బృందానికి అవసరమయ్యే అలంకరణ ఉపకరణాలు కొరకు కొంత నగదును బహుకరించామని, గతంలో నేర్చుకున్న బృందానికి కూడా సహాయాన్ని అందించమని తెలిపారు. ప్రజా జీవితంలో డబ్బులు శాశ్వతం కాదని మనం చేసే సహాయాలే ప్రజలకు గుర్తుంటాయని ఆయన గుర్తు చేశారు

## పీఎస్ఆర్ ట్రస్టు పేదలకు అండగా నిలస్తుంది

### జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:*

పీఎస్ఆర్ ట్రస్టు పేదలకు అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 32 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ట్రస్టు ద్వారా అర్థిక సహాయం ను అందించారు. మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా కొడాలి గోవిందరావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక వైపు ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయాలతో అభివృద్ధి పనులు చేస్తూ మరో పక్క ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎందరో అభాగ్యులకు ట్రస్టు అండగా నిలుస్తూ ధైర్యంను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, పెంటమళ్ల పుల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు బొందయ్య, పాకనాటి కన్నారెడ్డి, మరికంటి రమేష్, కడియాల నరేష్, గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.



## కొన్న ఇల్లు.. కబ్జా పాలు!

### మంటగలుస్తున్న రక్తసంబంధాలు

### అన్న ఇంటిని ఆక్రమించుకున్న తమ్ముడు

### ఆధారాలున్న న్యాయం చేయని పోలీసులు

### కబ్జాదారుడికి అధికార పార్టీ అండదండలు

### జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని వినతి

*ఇల్లందు రూరల్ :*

అన్న తాతల, తండ్రుల కాలంలో కొన్ని వస్తువులు, ఆస్తులు సురక్షి తంగా ఉండేది.. అన్నలు, తమ్ముళ్లు, బంధుమిత్రులు, ఆప్తులు, పక్కింటి వారు ఇలా సంబంధాలు కలిగిన వ్యక్తులు నమ్మకంగా మెలిగే వారు.. నమ్మకద్రోహాలు, మోసాలు గురించి వినని రోజులవి.. ధనం కంటే బంధాలకే విలువనిచ్చేవారు.. కానీ నేడు ట్రెండ్ మారింది.. రోజులతో పాటు మనుషులు మారిపోయారు.. బంధాల కంటే డబ్బుకి ఎక్కువ విలువనిస్తున్నారు.. తమ వారా.. పక్కింటివారా అనే తేడా లేదు.. తమకు లాభం కలిగితే బారాబర్ దౌర్జన్యం చేస్తున్నారు.. అప్పనంగా వచ్చిన



సొమ్ముతో భవిష్యత్తు పునాదులకు బీజం వేస్తున్నారు.. ఆస్తులకు సంబంధించిన ఆధారాలున్న సరే బలం ,బలగం, నాయకుల అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్నారు. మండల పరిధిలోనిసుభాష్ నగర్ ఏరియాకు చెందిన వేమూరి రామస్వామి ఇంటిని స్వయానా తమ్ముడు అయినటువంటి వేమూరి రాంబాబు ఆక్రమించుకున్న సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 1991 లో గుర్రం చిన్న వెంకులు అనే వ్యక్తి దగ్గర వేమూరి రామస్వామి కొనడం జరిగింది. వృత్తిరీత్యా సింగరేణి కార్మికుడు కాగా ఉద్యోగా నిమిత్తంలో మణుగూరులో ఉద్యోగం చేస్తూ నివసిస్తున్నాడు. ఈ క్రమంలో ఇక్కడ ఉన్న ఇంటిని అద్దకి ఇచ్చి వచ్చాడు. ప్రతినెల ఆ ఇంట్లో ఉన్న కిరాయి వ్యక్తులు నెల నెల డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది. కాగా ఇటీవలే అతను సింగరేణి రిటైర్మెంట్ కావడంతో ఇల్లు రిపేర్ చేసుకొని ఆ ఇంటిలో నివసిద్దామని రాగా స్వయానా తమ్ముడైనటువంటి రాంబాబు వాళ్ళ కుటుంబ సభ్యులు మొత్తం తాళం వేసుకొని ఇంటి యజమాని అయినటువంటి వేమూరి రామస్వామిని ఇంటిలోనికి రానివ్వకుండా అడ్డుకున్నారు. ఇట్టి విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్, పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టడం జరిగింది అయినప్పటికీ తీరు మారలేదు కాగా జిల్లా ఎస్పీ నీ కూడా కలవడం జరిగింది. ఇల్లందుకు కేసు బదిలీ చేయించి ఎంక్వయిరీ చేయించమన్నారు. అయినప్పటికీ న్యాయం జరగలేదు. ఇక్కడ ఉన్నటువంటి అధికార పార్టీ నాయకుల అండదండలతో దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపుతున్నారు. కాగా స్థానికులను విచారించగా వారు కూడా రామస్వామిదే అని తెలియజేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## తండ్రీ కొడుకుల ఆత్మయత్నాయత్నం

*అశ్వాపురం,ప్రభాతవార్త,నవంబర్ 05*

మండలం లోని అణుశక్తి నగర్ లో ఇల్లందు పట్టణ వాసులు ప్రశాంత్ కుమార్,మల్లేష్ అను ఇద్దరు తండ్రి, కొడుకుల ఆత్మహత్య యత్నం చేశారు. అశ్వాపురం మండలంలో హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని ,సెంట్రల్ గవర్నమెంట్ హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగం చేస్తున్న వ్యక్తులు డబ్బులు తీసుకుని మోసం చేశారని,ఉద్యోగం ఇప్పించక పోగా తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని మనస్థాపం తో ఆత్మహత్యాయత్నానికి సిద్ధమైనారు.విషయం తెలుసుకున్న అశ్వాపురం పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమింపజేసి , న్యాయం జరిపిస్తామని అశ్వాపురం పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.






## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన శనివారం మండలంలో బుదవారం సాయం త్రం చోటు చేసుకుది. మండల పరిధిలోని బచ్చువారిగూడెం గ్రామ శివారులో మడివి వరుణ్(26)అనే యువకుడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఓ ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయమైన వరుణ్ అక్కడికక్కడే మరణించాడు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

*రుద్రంపూర్, నవంబర్ 5 ప్రభాతవార్త:*



కడుపు నొప్పి భరించలేక యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. రామవరం నాగయ్య గడ్డ బస్తీకి చెందిన రాజు కుమారుడు సూరజ్ కొత్తగూడెం లోని బేకరీ లో రోజువారీ కూలి గా పని చేస్తున్నాడు. కడుపునొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ శాన్వాస్ కాసిం ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి రవాణా, అక్రమ మద్యం, నాన్ డ్యూటీ లిక్కర్ మొదలగు అక్రమ రవాణా కదలికలపై నిఘా ఉంచడంలో భాగంగా ఈనెల 4 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు వరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆంధ్రా ఒరిస్సా ఛత్తీస్గడ్ బోర్డర్ అయినటువంటి భద్రాచలం మీదుగా గంజాయి రవాణా అడ్డుకోవడంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ఫోర్స్మెంట్ టీం హెడ్ జి.గణేష్,అసిస్టెంట్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్,జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కె.తిరుపతి, ఎస్సై శ్రీహరి రావుఇన్ఫోసిమెంట్ సిబ్బంది కూనవరం రోడ్డులోని ఆర్టిఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తరుణంలో కేరళకు చెందిన నజీర్ పుతియ వేటిల్, జకారియా పారాయిల్ టాటా పంచ్ కారులో అక్రమంగా 30.600కేజీల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరి వద్ద మూడు సెల్ ఫోన్లు సీజ్ చేయగా.... మరొక వ్యక్తి కె. రవి పరారీలో ఉన్నాడని, యమహా ఆర్ 15 బైక్ మీద 21.300 కేజీల ఎండు గంజాయి తరలిస్తూ ఇన్ఫోర్స్మెంట్ టీంను గమనించి గంజాయి తో పాటు బైక్ను వదిలేసి పారిపోయాడని, మొత్తంగా 51.900కేజీల గంజాయి సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీహరి రావు తెలిపారు. ఈ తనిఖీలలో సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. కేసు తదుపరి విచారణను భద్రాచలం ఎక్సైజ్ కార్యాలయం ఎస్ హెచ్ ఓ భద్రాచలం రహిమునిస బేగం చేస్తారని తెలిపారు.



## శత వసంతాల వేడుకలు జయప్రదం చేద్దాం

**- సీపీఐ యువనేత మద్దోజు శ్రావణ్ కుమార్ పిలుపు**

**తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త:**

ఖమ్మంలో డిసెంబర్ 26న నిర్వహించ బోయే పేదల పార్టీ సిపిఐ శతవసంతాల వేడుక లు జయప్రదం చేయాలని సీపీఐ యువనేత మద్దోజు శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక తల్లాడ మండల కేంద్రం లో సీపీఐ మండల సమితి సమావేశం మండల కార్యదర్శి ఒర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలం ప్రజల పక్షాన సమరశీల పోరాటం చేసిన చరిత్ర కలిగిన భ ఖమ్మం జిల్లా మొత్తం ఎర్రమయమయ్యే కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలే విధంగా ప్రయత్నాలు జరగాలని కార్మిక కర్షక వర్గాల నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ సభ విజయవంతం కోసం పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, సీనియర్ సిపిఐ నాయకులు తమ్మర వెంకటేశ్వర్లు, స్వర్ణ రాయప్పు, నాగమణి, అరవింద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల బాటలో నడుద్దాం

**తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త:**


మనమంతా అమరవీరుల బాటలో నడవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా అన్నారు. బుధవారం మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో ఆయన మాట్లాడుతూ దోపిడీ లేని సమాజం కోసం పేదల పక్షాన పోరాడి, భూస్వాములు దాడులలో, ఎన్కౌంటర్లలో తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన రాయల సుభాష్ చంద్రబోస్. దొరన్న, ఎల్లన్న, ధర్మన్న, పగడాల వెంకన్న, చింతా లక్ష్మి ్మ, సుసేన, పంచాద్రి నిర్మల, ముసుమి అమరవీరులు, కాంచనపల్లి అమరవీరుల బాటలో నడవాలని అదే మనం అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లైన్ నాయకులు మోదీసా, శ్రీపతి, నరేష్, సురేష్, రంజాన్, లాల్ భీ, తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావుని పరామర్శించిన బానోత హరిప్రియ నాయక్, మాలోత్ కవి

**ఇల్లందు అర్బన్, నవంబర్ 5 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ గత కొద్దిరోజుల క్రితం పరమపదించగా బుధవారం ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ,ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ , ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాదులోని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ , చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాలు నాయక్,ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వార రమేష్, భుఖ్య సురేష్, ఇంతియాజ్,షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు



## గరీబుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం..

**- 10 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం తరలింపు**

**రుద్రంపూర్, నవంబర్ 5 ప్రభాతవార్త:**

రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ రుద్రంపూర్ సహకారంతోగరీబుపేట యూత్ ఆధ్వర్యంలో ఖమ్మం శరత్ మాక్సి విజన్, హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో కంటి సమస్యలు, గుండె, ఈసిజి, జనరల్ మెడిసిన్, బోన్ డెన్సిటీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ క్యాంపు ద్వారా 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన టెస్టులు చేయించుకోవడానికి, ఈ అవకాశం కల్పించిన రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్, స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ పాషా జునైద్, కొమరయ్య, పంచాయితీ సెక్రటరీ రోహిణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, లక్ష్మణ్,ఉపేందర్, వీరభద్రం, రామ్మూర్తి, వెంకటేష్, కళ్యాణ్,టీ వెంకన్న, సంపత్, వెంకటేశ్వర్లు, పెద్ది రాజు, మారేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గరీబుపేట, జెడ్పిహెచ్ హెచ్.ఎం లీల, స్టాఫ్ కీ ప్రత్యకమైన ధన్యవాదము తెలియజేయడం జరిగింది.



## రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

**తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త:**



స్థానిక వాసవి ఫంక్షన్ హాల్ లో గురువారం (నేడు) తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ జరుగుతుందని రైతు సంఘం నల్లమోతు మోహన్ రావు తెలిపారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు పాల్గొనచున్నారని , ఈ మహాసభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వ్యవసాయం నేటి పరిస్థితులు సుదీర్ఘ చర్చ భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున మండలంలోని రైతు సోదరులు, వ్యవసాయరంగ నిపుణులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు, సలహాలు ఈ మహాసభకు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కమ్మ వన సమారాధన కరపత్రాల ఆవిష్కరణ

**పెనుబల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త:**



కమ్మ వన సమారాధన కార్యక్రమ విజయవంతం కొరకు విఎం బంజర్ లోని ముత్తు సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం కమ్మ సంఘం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 9న జరగనున్న వన సమారాధన వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేసేందుకు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సామాజిక వర్గాన్ని ఇంటింటా కరపత్రంతో ప్రచారం నిర్వహిస్తూ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దీవెల మంగపతిరావు, గోగినేని రమేష్, పోట్రు వెంకటేశ్వరరావు, కారుమంచి ఆనంద్, ఎల్.ఆర్.వి.కె .దత్తు పాల్గొన్నారు.

## సన్న బియ్యం రేషన్ బ్యాగ్స్ పంపిణీ

**పెనుబల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో మరో ముందుడుగు వేసింది. ఈ నెల నుండి ప్రభుత్వం సన్న బియ్యాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రేషన్ బ్యాగులలో లబ్ధిదారులకు అందిస్తుంది. ఈ సందర్భంగా మండాలపాడు గ్రామ పంచాయతీలోని రేషన్ డీలర్ షాప్ (027) లో బుధవారం లబ్ధిదారులకు రేషన్ బ్యాగ్స్ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే సన్న బియ్యంతో పాటు రేషన్ బ్యాగులను పంపిణీ ఆవశ్యకత గురించి లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జిల్లా మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి లను ప్రజల తరువున నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ పోతురాజు , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరిబాబు, తోట నాగేశ్వరరావు, పెండ్ర ఆదినారాయణ, సంబోజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నేత,రామారావును హత్య చేసిన హంతకులను వెనకేసుకొస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**- నిందితులను వదిలి బాధితులను వేధిస్తున్న పోలీసులు**

**- సామినేని హంతకులను కాపాడే రీతిలో విచారణ**

**- దోషులను తేల్చటంలో సిపి నిర్లక్ష్యం**

**- సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బండి రమేష్ విమర్శ**

**ప్రభాతవార్త ముదిగొండ:** సిపిఐ(ఎం) రాష్ట్ర నేత సీనియర్ నాయకులు,పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్,ప్రజా నేత సామినేని రామారావును హత్య చేసిన హంతకులను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెనకేసుకొస్తున్నారని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బండి రమేష్ విమర్శించారు. చింతకాని మండలం పాతర్లపాడు సిపిఐ(ఎం) నాయకులు,మాజీ గ్రామ సర్పంచ్ సామినేని రామారావును హత్య చేసిన హంతకులను గుర్తించి పోలీసులు అరెస్టు చేయటంలో నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండలో కార్యకర్తలు ఎర్రజెండాలతో బుధవారం భారీ సంఖ్యలో నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన పదవిని,ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ఉపయోగించాలని, ప్రజానాయకుల్ని హత్య చేసిన నిందితులను కాపాడటం కోసం కాదన్నారు. రామారావును హత్య చేసిన సమావారం సిపిఐ(ఎం) పార్టీ నాయకుల కంటే,ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,పోలీసులకు చేరిందన్నారు. మల్లు భట్టి విక్రమార్క నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే రామారావును చంపిన దుండగులను పోలీసులు అరెస్టు చేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించాలన్నారు. రామారావును హత్య చేసిన నిందితులను కాపాడే విధంగా పోలీసుల విచారణ కొనసాగుతుందని, పోలీసులు విచారణలో నిర్లక్ష్య వైఖరి విడనాడి నిష్పక్షపాతంగా రామారావు హంతకులను పట్టుకొని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని బండి రమేష్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బండి పద్మ,సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు,మందరపు వెంకన్న,కందుల భాస్కరరావు,పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వేల్పుల భద్రయ్య,పయ్యావుల ప్రభావతి, న్యుద్రపల్లి రవికుమార్,కోలేటి ఉపేందర్,అరుణ, మండల నాయకులు కందిమల్ల తిరుపతి, మందరపు పద్మావతి,పంద్రకోల రాంబాబు, చింతకాయల రామారావు,బట్టు రాజు,మెట్టెల సతీష్,ఇరుకు నాగేశ్వరరావు,మంకెన దామోదర్, నంబూరి వెంకటేశ్వరరావు,సామినేని రామారావు, మేడా నారాయణ,కె కుటుంబరావు,బొజ్జ అశోక్ బొజ్జ వెంకట్,ఊటుకూరి రామారావు,బొడ్డ బాబు, మునగాల గురవయ్య,మాదారపు శ్రీనివాసరావు, ముదిగొండ సర్పంచ్ అభ్యర్థి కట్టకూరి ఉపేందర్, బుర్ర ధర్మయ్య,కాంచాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్లు భట్టి విక్రమార్క డౌన్ డౌన్....

సిపిఐ(ఎం) నేత,పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య చేసిన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండలో బుధవారం నిర్వహించిన నిరసన ర్యాలీలో పార్టీ కార్యకర్తలు,నాయకులు ఎర్రజెండాలతో కదం తొక్కారు. మధిర శాసనసభ్యులు,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క డౌన్,డౌన్ అంటూ, భట్టి,డిప్యూటీ సీఎంకు పదవికి రాజీనామా చేయాలని పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు హెడ్ఆఫీస్‌లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0

**- జీఎం పర్సనల్ జి.వి.కిరణ్ కుమార్**



కొత్తగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త: డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ చేస్తున్నామని జీఎం పర్సనల్ జి.వి. కిరణ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా సిఎంపిఎఫ్ఓ పెన్షన్ పొందే మరియు సిపిఆర్ఎంఎస్ కార్డులు గల సింగరేణి మాజీ ఉద్యోగుల కొరకు కార్పొరేట్ ఏరియాలో గురువారం ఉదయం 10.30 గంటలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగపరచుకోవాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) తెలియజేశారు. ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లకు విచ్చేసే భార్య భర్తల ఇరువురి ఆధార్ కార్డు జిరాక్స్, సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల మొబైల్ ఫోన్ (ఓటిపి కొరకు), పెన్షన్ పేమెంట్ ఆర్డర్/ సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ జిరాక్స్ లు, బ్యాంక్అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ తదితర ధృవ పత్రాలను తమ వెంట తీసుకురాగలరని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పీవీకే 5బి అడవిలో బోర్ హోల్స్ ఏర్పాటు

**- పరిశీలించిన ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్**

రుద్రంపూర్, నవంబర్ 5 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హోల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హోల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హోల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం గాని, ఎస్ పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. అదేవిదంగా పీవీకే 5పరిధిలో అడవిలో ఏర్పాటు చేసిన 5బి బోర్ హోల్స్ను ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పరిశీలించారు. పీవీకే 5 గని పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హోల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హోల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హోల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం గాని, ఎస్ పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్లే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హోల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఐ ఎన్ టీ యు సి నాయకులు ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, చిలక రాజయ్య, చిరంజీవి, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు





కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త: జిల్లాస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెంలోని సి ఇ ఆర్ క్లబ్ లో నిర్వహించిన ఎస్. జి.ఎఫ్.అండర్ 14, అండర్ 17, బాల బాలికలకు ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలకు ఉమ్మడి జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 100మంది రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల,బాలికలంతా చదువుతోపాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా ఉన్నత చదువులకు ,ఉద్యోగాలు ఉపయోగపడుతుందని శ్రీనివాస్ తెలిపారు. బాల, బాలికలకు వయస్సు, బరువును అనుసరించి బాల,బాలికలకు పలు విభాగాలలో పోటీలలో నిర్వహించగా పోటీలలో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందిన బాలబాలికలను ఉమ్మడి జిల్లారెజ్లింగ్ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. అండర్ 14 బాలుర విభాగంలో1) 35 కేజీ బి .తరుణ్ 2) 38 కేజీ జి. రాహుల్ 3) 41 కేజీ కే. కౌశిక్ 4) 48 కేజీ పి .శివరాం అండర్ 14 బాలికల విభాగంలో 1) 33 కేజీ కే.ప్రేరణ లక్ష్మీ ప్రసన్న 2) 39 కేజీ జి.తేజస్వీరి3) 42 కేజీ కే.దివ్యశ్రీ4) 46 కేజీ కె. మానస 5) 50 కేజీ జి.పురందేశ్వరి అండర్ 17 బాలుర విభాగము 1) 45 కేజీ బి. విగ్నేష్ 2) 48 కేజీ కే. లిఖిత్ చరణ్3) 51 కేజీ జి .బాలకృష్ణ 4) 55 కేజీ భరత్ కుమార్ 5) 60 కేజీ పి .సందీప్ 6) 65 కేజీ పి .రిషి 7) 71 కేజీ బి .సంపత్ అండర్ 17 బాలికల విభాగంలో 1) 40 కేజీ కే .పావని 2) 43 కేజీ పీ .సమీరా 3) 46 కేజీ డి .దీక్షిత 4) 49 కేజీ ఏ.శ్రావ్య) 57 కేజీ జి.హారి6) 65 కేజీ వి. సాయి శృతి 7) 69 కేజీ ఆర్ .గీత ఆర్తిని అండర్ 17 గ్రీకోరోమన్ స్టైల్ బాలుర విభాగములో 1) 45 కేజీ బి. జగపతి 2) 48 కేజీ బి .గణేష్ 3) 51 కేజీ ఎల్. అరుణ్ 4) 55 కేజీ జి .సంతోష్ 5) 60 కేజీ బి .అరుణ్ 6) 71 కేజీ బి. చరణ్ 7) 80 కేజీ టి.భాను రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఎంపిక పోటీల కార్యక్రమంలో చుంచుపల్లి ఎస్సై రమణారెడ్డి, పి.డీలు స్టెల్లా,మోతీలాల్, రవి ,వెంకన్న ,రజిని ,కవిత, రెజ్లింగ్ జాతీయ క్రీడాకారుడు ఏ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో "కార్తీక పౌర్ణమి" వేడుకలు..

**- భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన..**

**- పోటెత్తిన కాకర్ల వేణుగోపాలస్వామి,పాపకొల్లు శివాలయాలు**

**- ఎడ్లబండి ప్రభలతో ఊరేగింపు, ప్రదక్షిణలు**





జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 5: కార్తీకమాసం శివుడు, విష్ణువు ఇద్దరికీ అత్యంత పవిత్రమైన మాసం. ఈ నెలలో పవిత్ర స్నానాలు చేయడం, వ్రతాలు ఆచరించడం, దీపారాధన చేయడం, దానధర్మాలు చేయడం వంటివి ఎంతో విశిష్టమైనవి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కార్తీకమాసం తొలి రోజు నుంచే మండలంలోని ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. కార్తీకమాసం ప్రతి సోమవారం రోజున ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బుధవారం మరింత విశిష్టత కలిగిన కార్తీక పౌర్ణమి కావడంతో ముఖ్యంగా మహిళలు, యువతులు, చిన్నారులు బుధవారం తెల్లవారు జామునంచే ఆలయాలకు చేరుకున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయాల్లో దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే ఈ రోజున శివ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పాపకొల్లులోని కాకతీయుల కాలం నాటి శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో నిండిపోయింది. భక్తుల కార్తీక దీపారాధన కాంతులతో ప్రాంగణం భక్త పారవశ్యమైంది. కాకర్ల సమీపంలోని ఎత్తైన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా భక్తులు తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున దైవదర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తజనం తరలివచ్చారు. కాకర్ల గ్రామంలో సాంప్రదాయ రీతిన వేణుగోపాల స్వామికి మొక్కులు తీర్చేందుకు ఎడ్ల బండ్లకు ప్రభలు కట్టుకొని మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఎడ్ల బండ్ల ప్రభలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారు జామున ఆలయంలో ప్రత్యేక హోమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జూలూరుపాడు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కూడా తెల్లవారు జామున భక్తులు కార్తీక దీపారాధన చేసి దైవాన్ని సందర్శించుకున్నారు. పడమట నర్సాపురం, కొమ్ముగూడెం, కరివారిగూడెం, గుండెపుడి, అనంతారం, సూరారం, రాజారావుపేట పలు గ్రామాల్లోని ఆలయాలు కూడా భక్తుల కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలతో కళకళలాడాయి. ఆలయాల్లో కార్తీక దీపారాధన పూజలు ప్రత్యేకతను చాటుకున్నాయి.

## రేపు సీనియర్స్ రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపికలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రగతి మైదానం గ్రౌండ్ నందు సీనియర్స్ రెజ్లింగ్ జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు ఎంపికపోటీలను నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన క్రీడాకారులు తెలంగాణ ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఉదయం 10 గంటలకు గ్రౌండ్ నందు హాజరుకావాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8,9 తేదీలు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. వివరాలకు పి.కాశీ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సెల్ న్నే 9949761181 సంప్రదించవలసిందిగా కోరారు.

## సేవా రత్న అవార్డు 2025కు డాక్టర్ చంటి ముదిరాజ్ ఎంపిక



కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి ఢిల్లీ నుండి ప్రతిష్ఠాత్మక "సేవా రత్న అవార్డు 2025"లభించడం గర్వకారణంగా ఉందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవారంగంలో విశేష సేవలందించి ప్రజా హక్కుల సాధనలో నిరంతరం పోరాటం చేస్తూ సేవాస్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి ఈ యొక్క అవార్డుకు ఎంపిక కావడం ప్రతి తెలంగాణ వాడికి గర్వకారణమని తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- 10న చలో కలెక్టరేట్ ముట్టడి అఖిల భారత రైతు కూలి సంఘం**





**ఆళ్లపల్లి 05 నవంబర్ ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు రైతన్నలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని ప్రభుత్వమే ఆదుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బట్టు సురేష్ పూనేం రంగన్న మెస్సు గోపాల్ బత్తిని సత్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అ ఖిల భారత రైతుకుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతులు మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగిందని మండల కేంద్రంలో ఈ అకాల వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తీవ్ర నష్టంతో మనోవేదన పెట్టుకోవడం జరుగుతుందని ఆరుకాలం కష్టపడి పంటకు చేతికి వచ్చే సమయంలో ఈ అకాల వర్షం వల్ల రైతులను తీవ్ర నష్టం లో ముంచిందని రైతులు లక్షల రూపాయలు అప్పులు చేసి పండించిన పంటలు చేతికి రాకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షం వల్ల మొక్కజొన్నలు పత్తి తడిసి మొలకెత్తిన సంఘటనలు కూడా ఉన్నాయని నష్టపోయిన పంటలను ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఆళ్లపల్లి మర్కోడు రామంజి గూడెం అనంతోగు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోతులు రైతులు పంటలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని కోతులకు కుటుంబ నియంత్రణ చేయాలని వాటి వల్ల పంట నష్టాలను నివారించాలని వారన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే నంబర్ 10వ తారీఖున రైతు సమస్యలపై చలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని రైతులు ప్రతి ఒక్కళ్ళు పాల్గొని జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పూణెం లక్ష్మణ్ రాంబాబు శిరోమణి లాజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యమ కెరటం ధర్మ...

**- జిల్లా ప్రజలకు ధర్మ అందించిన సేవలు చిరస్మరణీయం**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, నవంబర్ 5 ప్రభాతవార్త:**
గిరిజనముల సంక్షేమం, హక్కుల పరిరక్షణకోసం గుగులోత్ ధర్మ నిర్వహించిన ఉద్యమాలు నేటితరానికి ఆదర్శమని, ఆయనలేని లోటు తీర్చలేనిదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, గిరిజన నేత గుగులోత్ ధర్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ మండలంలోని మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధర్మ విగ్రహావిష్కరణ, సంతాపసభలో అయన పాల్గొని మాట్లాడారు. గుగులోత్ ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్షుచిలాంటివారని, ఎన్నో ప్రజా, రైతు, గిరిజనోద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రజలకు ఒక్కతాటిపైకి తెచ్చి ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారా సమస్యల పరిష్కరంకోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సావాలకు శ్రమజీవుల విరాళం

**- విరాళంగా రూ.1,00,016 అందజేత**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త:**
డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్భంగా జరిగే బహిరంగ సభ, ఉత్సా వాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. ఉత్సా వాల జయప్రదానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమఫలితం నుంచి కూడబెట్టిన రూ.100016లను బుధవారం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల జెండా ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సా వాల సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ, ఉత్సా వాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెద్దాడు నగేష్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న జడ్జి రాజమల్లు...

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 5 ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయ్నాత్ర, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు.



## గణేష్ టెంపుల్‌లో ఘనంగా కార్తీక మాసం..

**- పోటెత్తిన భక్త జనం...**



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రం లోని ఎంజి రోడ్ లో ఉన్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం రోజున కార్తీకమాసం సందర్భంగా ఉదయము 4 నుండి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము జరిగింది. అనంతరం తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకెళ్లారు. సాయంత్రం ఏడు గంటలకి జ్వాలతోరణ కార్యక్రమం జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి రజిని కుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.




## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం తథ్యం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త:**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ విజయం తథ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షి స్తూ రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హైదరాబాదులో ప్రచారానికి వెళ్లారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని నియోజకవర్గ పరిధిలో బోరబండ,రాజు నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి శేఖర్,ఆర్టీఏ నెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏడిఈ వై వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, నాయకులు కాపా శ్రీనివాసరావు, ఎస్ కే అబీద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## జెవిఆర్ ఓసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

**రుద్రంపూర్, నవంబర్ 5 ప్రభాతవార్త:**



సింగరేణి పరిధిలోని సత్తుపల్లి జెవిఆర్ ఓసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టిబిజికెఎస్ నాయకులూ కోరారు. బుధవారం కార్మికులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని మేనేజర్ దృష్టికి తీసుకొచ్చారు. టిబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదుపరి సత్తుపల్లి జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన చింతల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూసాని వీరభద్రం మాట్లాడుతూ... గడిచిన రెండు సంవత్సరాల కాలంలో గెలిచిన సంఘాలు కార్మికుల పట్ల పూర్తిగా విఫలమైనారని రేపు కాబోయే రోజుల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం విజయం సాదిస్తుందని కార్మికుల మెరుగైన వైద్యం విద్య అందించాలని సేఫ్టీ మీద మంచి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# నిజమైన దోషులను గుర్తించి శిక్షించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తాం

**- నియోజకవర్గంలో హత్య రాజకీయాలను ఆపండి**

**- మధిరలో నిర్వహించిన ర్యాలీలో "నున్న"**



మధిర నవంబర్ 5 ప్రభాతవార్త:

పాతర్లపాడు లో సిపిఎం పార్టీ నాయకుడు సామినేని రామారావు హత్యకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షి చే వరకు ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ఉన్నారు. బుధవారం మధిర పట్టణంలో సిపిఎం శ్రేణులు నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. 74 సంవత్సరాల వయసున్న సామినేని రామారావు గారు ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులే పథకం ప్రకారం హత్య చేయించినట్లు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు స్పందించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆరోపించబడిన వారిని కనీసం విచారణ కూడా పోలీసులు చేయకపోగా. రామారావు కుటుంబ సభ్యులను విచారణ పేరుతో వేధిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యను కుటుంబ కలహాల లేదా వ్యక్తిగత ఘర్షణలు కారణంగా జరిగిన హత్యగా చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హత్యకు రాజకీయ కారణాలు తప్ప మరి ఏమీ లేదని గ్రామ ప్రజలంతా చెప్తున్నా భట్టి విక్రమార్క ఆదేశాలు తప్ప వాస్తవాల వైపు పోలీసు కన్నెత్తి చూడకపోవడం వలన అసలైన నేరస్తులను పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ కార్యకర్తలను (అలవాల శ్రీనివాసరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు సామినేని రామారావు) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హత్య చేయడం. కేసులను పక్కదారి పట్టించడం పరిపాటిగా మారిందని అన్నారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారంతాతమకు భట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయని విర్రవీగడం సహజంగా మారిపోయాయి దీనిని ఇలానే కొనసాగించడం హత్య రాజకీయాలను ప్రోత్సహించటం తప్ప మరి ఏమి అవుతుందని అన్నారు. కాంగ్రెస్ విధానం హత్యలు చేసే వాళ్ళని ప్రోత్సహించడమే అయితే బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ తమకు చట్టంపై గౌరవం ఉందని చట్టరీత్యా నిజమైన హంతకులకు శిక్ష పడేవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు, దివ్వెల వీరయ్య, బోనకల్ పార్టీ మండల కార్యదర్శి కిలార్ సురేష్, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ,ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర, మహిళా సంఘం డివిజన్ నాయకులు సునీత, ధనలక్ష్మి, గుండ్లపల్లి రమణ, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి కబడ్డీ ఎంపికైన భరత్ విద్యార్థిని

మధిర నవంబర్ 5 ప్రభాతవార్త :



మంగళవారం కొత్తగూడెంలో జరిగిన అండర్ 17 బాలికల కబడ్డీ జట్టు ఎంపిక ప్రక్రియలో భాగంగా చేసి పెట్టిన ఎలక్షన్స్ లో మధిర పట్టణానికి చెందిన భరత్ స్కూల్ విద్యార్థిని బాజీనీడు చంద్రిక అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైంది. బుధవారం నుండి పినపాక నియోజకవర్గం ఏడూళ్ల భయ్యారంలో నిర్వహించే శిక్షణ శిబిరానికి హాజరైనట్లు విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి విద్యాలత తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి శిబిరానికి పంపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జింకల కోటేశ్వరరావు టి. ఉమాదేవి, ఇన్చార్జ్ కటికల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ స్రవంతి , పి ఈ టి నీలిమ, విద్యార్థిని తల్లిదండ్రులు ఉన్నారు.

# సామినేని కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 5:



ఇటీవల దారుణ హత్యకు గురైన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా పరామర్శించారు. బుధవారం మండల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, గురిజాల హనుమంతరావు, బొడ్డు వెంకట్రామయ్య, సామినేని అప్పారావు, పాపిటి రంగారావు, సామినేని బాబురావు, గద్దం శ్రీనివాసరావు, వేముల నర్సయ్య తదితరులు రామారావు నివాసానికి వెళ్లిన సందర్భంలో అక్కడ నుండి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఫోన్ చేసి రామారావు కుమారుడు సామినేని విజయ్‌తో మాట్లాడి సంతాపం తెలిపారు మాజీ ఎంపీ నామ వారితో మాట్లాడుతూ జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రామారావు వంటి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అటు పార్టీకి, ప్రజా ఉద్యమానికి పెద్ద నష్టం అని అన్నారు. తనతో ఫోన్‌లో మాట్లాడిన రామారావు కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. రామారావు హత్యను నామ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.ప్రజా నాయకులపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నిబద్ధత కమ్యూనిస్టు సామినేని

**- పోలీసులు విచారణ పేరుతో దొంగాట ఆడుతున్నారు**

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 5 :

సిపిఎం రాష్ట్ర నాయకులు ,మాజీ సర్పంచ్ సామినేని రామారావు అత్యంత నీతివంతమైన నిబద్ధతతో పని చేసిన కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు అన్నారు. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు భార్య స్వరాజ్యం, కుమారుడు విజయ కుమార్ లను ఆయన పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఆయన సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరుడు సామినేని రామారావు అన్నారు. పిరికిపందలు దొంగ చాటుగా వచ్చి రామారావును అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. సామినేని రామారావుని రాజకీయంగా ధైర్యంగా ఎదుర్కోలేక పిరికిపందలు మాటువేసి దొంగ చాటుగా హత్య చేశారన్నారు. రామారావును హత్య చేసిన వారు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. హత్యకు పథకం రూపొందించిన వారు, హత్య చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. పోలీసులు విచారణ పేరుతో దొంగాట ఆడుతున్నారని ఆరోపించారు. పోలీసులు తలుచుకుంటే రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయవచ్చని, కానీ కావాలనే విచారణ పేరుతో అధికార పార్టీ నాయకులు చెప్పినట్లుగా విచారణ చేస్తున్నారని ఆరోపించారు. సామినేని రామారావు మృతి ప్రధానంగా పాతర్లపాడు గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామారావు ప్రజలకు సేవలు అందించారని అన్నారు. అటువంటి వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేయటాన్ని సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి రాచబంటి రాము, సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు

మధిర నవంబర్ 5 ప్రభాతవార్త :



మండల పరిధిలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి ఎంపికయ్యారు. విద్యార్థినిలు బి.ఉదయశ్రీ ఎం.మోనికలు నవంబర్ 8, 9, 10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏడూళ్ళ బయ్యారంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నారనీ. పాఠశాల సెక్రటరీ,కరస్పాండెంట్ బి.అంజన్ బాబు , సి.హెచ్.చందు తెలిపారు. పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిలను వారితో పాటు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ..డి.శ్రీనివాసరావు పీ.డీ. ప్రవీణ్ కుమార్, పి.ఈ.టీ. కరిష్మా తదితరులు విద్యార్థులను అభినందించారు.

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**- కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు చేసిన మహిళ భక్తులు**

మధిర నవంబర్ 5 ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయాల ప్రాంగణంలో దీపాలను వెలిగించి తెల్లవారుజాము స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం సాయం సంధ్య వేళ కుటుంబ సమేతంగా 365




వత్తులను వెలిగించి కార్తీకదీపం వెలిగించి ఆకాశదీపం కు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు బారులు తీరగా ఆలయ అర్చకులు సిబ్బందితోపాటు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పాటి బండ్ల సత్యంబాబు ఆధ్వర్యంలో తయారు చేయించిన ప్రసాదాలనుఉదయం పులిహోర రవ్వ కేసరి సాయంత్రం చక్కెర పొంగలి ప్రసాదాలను పంపిణీ చేశారు.గత ఏడాది కంటే అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో పట్టణ సీఐ దోమల రమేష్ నేతృత్వంలో సిబ్బంది తోపాటు పలువురు స్వచ్ఛందంగా పాల్గొని భక్తులకు స్వామివారి దర్శనంలో తీర్థప్రసాదాల పంపిణీలో ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఆలయ అర్చకులు రాయప్రోలు సత్యనారాయణ శర్మ ఫణిశర్మ ప్రసాద్ శర్మ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :







కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం భక్తులు శివాలయాల్లో దేవాలయాల్లో కిటకిటలాడారు. దుమ్ముగూడెం మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునే పవిత్ర గోదావరి నది వద్ద పుణ్య స్నానం ఆచరించారు.నాలుగు గంటల సమయం నుండే ఆలయాల్లో బారులు తీరారు.భక్తులు స్వామి వారికి అభిషేకాలు తేనే ఆవుపాలు విభూది పళ్ళ రసాలు కొబ్బరి నీళ్లు పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవపేతంగా అభిషేకాలు నిర్వహించారు.దేవాలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీనితో ఆలయాలన్నీ ఓం నమశ్శివాయ నామస్మరణతో దేవాలయాలు మారుమోగిపోయాయి.కార్తీక పౌర్ణమి రోజున దీపాలు వెలిగించే సాంప్రదాయం ఉండటంతో మట్టి ప్రమిదలు పాటు నూరు వత్తులు ఉసిరికాయలు" అరటి బోదెలు పూజా ద్రవ్యాలతో 365 వ త్తులతో దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## గిరిజన మ్యూజియంకు పెరుగుతున్న జనాధారణ

**- ఐటీడీఏ పీవో.బి. రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త :






కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మ్యూజియంకు సందర్శకుల తాకిడి పెరిగిందని, దేవస్థానం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ట్రైబల్ మ్యూజియం నకు వచ్చే సందర్శకుల గురించి మ్యూజియం నిర్వహకుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సహకారం వలన భక్తులు మ్యూజియంనుసందర్శిస్తున్నారని, హైదరాబాదు నుండి వచ్చిన భక్తులు కాక భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఆటో రిక్షాల ద్వారా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి పాత తరం గిరిజన పెయింటింగ్ చిత్రాలు కళాఖండాలు తనివి తీర చూసి ఆనందం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ మ్యూజియంలో చిన్నారులకు క్రీడ వస్తువులే కాకుండా చిట్టి చేతులతో నడిపే నావలు, రిమోట్ కంట్రోల్ తో తిరిగే వాహనాలు మరియు ఐటీడీఏ చరిత్రకు సంబంధించిన ప్రత్యేకమైన బోర్డు మరియు స్వాగత బోర్డు ఏర్పాటు చేయడంతో మ్యూజియం సందర్శించే ప్రజానీకానికి మ్యూజియం లోపలికి ప్రవేశించక ముందే మ్యూజియంలో ఉన్న కళాఖండాల పూర్తి సమాచారం తెలిసిపోతుందని అన్నారు. త్వరలో ట్రైబల్ మ్యూజియంను సందర్శకులను మరింత ఆకర్షించడానికి మ్యూజియంలో కళాఖండాలకు సంబంధించిన మంచి డిజైన్లు పెయింటింగ్ తో మ్యాపింగ్ చిత్రాలను పొందుపరచడానికి సన్నాహాలు చేస్తున్నామని అలాగే వీకెండ్ లో విద్యార్థినీ విద్యార్థుల చేత కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. అలాగే మ్యూజియమును మరింత ప్రాచుర్యములోకి తేవడానికి భద్రాచలం పట్టణంలో మెయిన్ కూడళ్ళలో ప్రచారానికి సంబంధించిన ఫ్లెక్సీలు త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, సిబ్బంది సరోజినీ దేవి, రమేష్, భాస్కర్, సమ్మయ్య, జూమ్ లాల్, బుజ్జి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వంట పాత్రలు వితరణ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ప్రసాదాలు తయారీ కు వినియోగించే వంట పాత్రలను శ్రీ మాత డేవలప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పెద్దపల్లి చైర్మన్ కాసార్ల రాజు వితరణ చేశారు. బుధవారం శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా దేవస్థాన అధికారులకు పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీ లక్ష్మీ మ్రతాయరమ్మవారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. పాత్రల విలువ రూ.23 వేలు అని తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన పలు ఆలయాలు

బూర్గంపహాడ్, నవంబర్ 6, ప్రభాతవార్త:




గురు పౌర్ణమి సందర్భంగా కార్తీకమాసం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం భక్తులతో కలకలాడాయి. తెల్లవారుజాము నుంచి పలు ఆలయాల్లో దీపాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి గడియాలు ముందు రోజు రాత్రి 9:30 నుండి తర్వాత రోజు సాయంత్రం 7 గంటల వరకు ఉండడంతో భక్తులు తెల్లవారుజాము నుంచి పలు ఆలయాల్లో భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం శివాలయంలో జ్వాలాతోరణం ఏర్పాటు చేశారు భక్తులు జ్వాలా తోరణం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం రామాలయంలో శివాలయం ఆవరణలో దీపాలంకరణ ఓంకారం జైశ్రీరామ్ రూపంలో శివలింగాకారంలో దీపాలు వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

**- ముగ్గురు మావోయిస్టుల మృతి**

**చర్ల, నవంబర్ 5 (ప్రభాతవార్త):** ఛత్తీస్ఘడ్ దండకారణ్యంలో మరోమారు కాల్పుల మోతతో దద్దరిల్లాయి.బీజపూర్ జిల్లా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలోని అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తూన్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో సిఆర్పిఎఫ్ డిఆర్జి ఎస్టిఎఫ్ బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువైపుల నుండి హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలతో పాటు ఆయుదాలు, పేలుడు పదార్థాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.




## సాయి బాబా ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- దర్శించుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**



భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం సాయి బాబా ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి.తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సతీసమేతంగా హాజరయ్యారు.ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పొదెం వీరయ్య స్వయంగా మహా శివుడికి పాలాభిషేకం చేసి, మహాజ్యోతి వెలిగించారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కార్తీక దీపాలను వెలిగిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. ఆలయ పరిసరాలు భజనలతో, సాయిబాబా స్తోత్రాలతో మార్మోగాయి. పొదెం వీరయ్య వెంట కాంగ్రెస్ నాయకులు,సాయిబాబా ఆలయ చైర్మన్ కొమనపల్లి ఆదినారాయణ, కార్యవర్గం తమ్మళ్ల వెంకటేశ్వర్లు,హస్మతుల్లా, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లపూడి వరుణ్,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొదేంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ను భద్రాచలంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిజాతీయ ఆదివాసీ కాంగ్రెస్ సలహా మండలి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన సందర్భంగా శాలువా పూలబొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖాన్,భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ అధ్యక్షులు ఎస్.కె అలీమ్,గౌరవ అధ్యక్షులు ఎస్కె ఉస్మాన్,ప్రధాన కార్యదర్శి ఎస్.కె కాసిం పాషా, ఉపాధ్యక్షులు ఎండి. అలీ. సైరుద్దీన్, సీనియర్ నాయకులు ఎస్కె మస్తాన్,మైనార్టీ సెల్ మహిళా విభాగం ముంతాజ్ బేగం,ఎస్.కె సహిర, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయం

**- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్, సీఐ శ్రీలక్ష్మి**

**- కనులువిందుగా భక్తులతో దైవ క్షేత్రం**





**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 05(ప్రభాతవార్త):**

కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని. భక్తులు శివాలయంలో ఘనంగా పూజలు జరుపుకున్నారు. కార్తీకపౌర్ణమి నాడు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని భ్రమరాంబసమేత మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు శివాలయంకు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే గంగలో పుణ్య స్థానాలు ఆచరించి. స్వామిఅమ్మవార్ల దర్శనార్థం శైవ క్షేత్రంలో బారులు తీరారు. శివాలయంలో సంగీత వాయిద్యాలతో ప్రత్యేక పూజలు, చండీహోమాలు, జ్వాలతోరణం, అభిషేకాలు, దీపోత్సవం, గంగాహరతి మొదలగు కార్యక్రమాలు బుధవారం జరిగాయి. పోలీస్ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ)రోహిత్ రాజ్. శివాలయంకు విచ్చేశారు. అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజ్ వాయులింగంకు దీపారాధన చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, సిఐ శ్రీలక్ష్మి క్రి,ఎస్సై విజయసింహారెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అరటి డొప్పల్లో కార్తిక దీపాలు వెలిగించి. కోనేరులో వదిలేరు. భక్తులు దానధర్మాలు, స్నానాలు ఆచరించి పుణీతులయ్యారు. కార్తిక పౌర్ణమి కావడంతో భక్తులుతో దైవక్షేత్రం కనులవిందుగా శివనామస్మరణంతో మారుమ్రోగింది. కార్తీక పౌర్ణమి విశిష్ట పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ఈఓ పాకాల వెంకటరమణ, పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఎస్ అండ్ పిసిలో అధికారుల ఒంటెద్దు పోకడలు

**- ఇష్టానుసారంగా ఉద్యోగ నియామకాలు**

**- నిబంధనలు మాకు వర్తించవు అంటున్న అధికారులు**

**- పక్క నియోజవర్గ నేత సిఫారసులు**

**- మితిమీరిపోతున్న యూనియన్ నాయకుల పెత్తనం**

**- నిద్రావస్తలో విజిలెన్స్ వ్యవస్థ**

**- పై అధికారులు చెప్పిందే మేము చేశాం అంటున్న ఎస్ఓ**

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

ఒకటి కాదు... రెండు కాదు... 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణ కోసం... సంస్థలో ఎలాంటి చోరీలు జరగకుండా ఉండేందుకు సంస్థకు సంబంధించిన అన్నిటిపై నిఘ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షి ంచే ఎస్ అండ్ పి సి విభాగంలో అధికారుల ఒంటెద్దు పోకడలు ఎక్కువవుతున్నాయి. ఇష్టారాజ్యంగా ఎస్ అండ్ పిసి శాఖలో ఉద్యోగ నియమకాలు చేపట్టడం, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ప్రవర్తించడంతో కింది సాయి సిబ్బంది అధికారుల తీరును ఎండగడుతున్నారు. సింగరేణి సంస్థలు ఏది జరిగినా పక్షపాతం ఉండదు... అర్హత ఉన్నవారికి కచ్చితంగా అవకాశాలుంటాయని... ఉన్నతాధికారులు చెప్తుంటే ఇక్కడ మాత్రం యూనియన్ నాయకుల పెత్తనం మరి మితిమీరి పోతుంది... అధికార పార్టీ నాయకులమని పక్క నియోజకవర్గ వర్గానికి చెందిన నేతలు కూడా సిఫార్సులు చేయడంతో వారు చెప్పిన వారికి మాత్రమే ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇదేమిటని అడిగితే మాకు నిబంధనలు వర్తించవు మాకు నచ్చినట్లే మేము చేస్తామంటూ అధికారులు సమాధానం ఇవ్వడం మరి విడ్డూరాన్ని కలిగిస్తుంది. మేమేం చేసేది ఉన్నతాధికారులకి చెప్పి చేస్తున్నాం అంటూ సదరు అధికారులు చెప్పడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

**- ఎస్ అండ్ పిసి లో అధికారుల ఒంటెద్దు పోకడలు...**

సింగరేణి సంస్థలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలంటే వివిధ శాఖల పరంగా పలు రకాల నిబంధనలు ఉన్నప్పటికీ అవేవీ మాకు పట్టవు అన్నట్టుగా కొత్తగూడెం కార్పొరేట్ ఎస్ అండ్ పిసి విభాగం అధికారులు వ్యవహరించటం కార్మికులను విస్మయానికి గురిచేస్తుంది. ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ నియామకాలు చేపట్టాలంటే రన్నింగ్ మరియు మెడికల్ టెస్టు నిర్వహించాల్సి ఉండగా కేవలం కొంతమంది యూనియన్ నాయకులు, రాజకీయ నేతలు ఆదేశాలకు తలొగ్గి నిబంధనకు అధికారులు తిలోదకాలు వదులుతున్నారు.

**- నిబంధనలు మాకు వర్తించవు అంటున్న అధికారులు**

గత రెండు నెల క్రితం చేపట్టిన నియామకాల్లో ఎటువంటి ముందస్తు నోటిఫికేషన్ జారీ చేయకుండా ఉన్నతాధికారులు చెప్పారంటూ తమకు నచ్చిన యూనియన్ నాయకులకు మరియు పక్క నియోజకవర్గ రాజకీయ నేతకు కట్టబెట్టిన వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సుమారు పదిమంది కొత్త సెక్యూరిటీ గార్డులను కాంట్రాక్టర్ ద్వారా నియమించుకొని ఎస్ అండ్ పిసి లో ఉన్న ఒకరిద్దరు అధికారులకు డబ్బులు దండుకున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా తీసుకున్న పదిమందికి ఎటువంటి పరుగు పోటీలు నిర్వహించకుండా యదేచ్ఛగా తమకు నచ్చిన వారికి ఉద్యోగాలు కేటాయిస్తున్నారు.

**- పక్క నియోజవర్గ నేత సిఫారసులు...**

ఈ నియామకాల్లో స్థానికులను కాదని కొత్తగూడెం నియోజవర్గానికి ఆనుకొని ఉన్న పక్క నియోజకవర్గం నేత అధికార పార్టీ పేరు చెప్పి మూడు ఉద్యోగాలు తమకు ఇవ్వాలని కోరినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నేత ఒక్కొక్క అభ్యర్థుల వద్ద నుండి లక్షన్నర నుంచి రెండు లక్షలు వసూలు చేసి నియామక పత్రాలు అందజేసినట్టు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ పేరు చెప్పి అధికారులను బెదిరించి తాను చెప్పిన వారికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బెదిరిస్తున్న పక్క నియోజకవర్గ నేత ఎవరు అనే విషయంపై కార్మికుల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.

**- మితిమీరిపోతున్న యూనియన్ నాయకుల పెత్తనం**

అంతేకాక కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ఉన్న రెండు యూనియన్ లు అధికార పార్టీ కి అనుసంధానం గా పనిచేస్తున్నాము, గత ప్రభుత్వంలో వారికి అనుసంధానంగా ఉన్న యూనియన్లకు సహకరించినట్టుగా ఇప్పుడు మీరు మాకు సహకరించాలని అధికారుల పై ఒత్తిడి తెస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐ ఎన్ టి యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి ఒక ఒక నాయకుడు కనీసం తాను చెప్పిన ఒక్క వ్యక్తికైనా ఉద్యోగం ఇవ్వాలని అధికారులపై చిందులు వేసినట్టు. ఎస్ అండ్ పిసి లో గుసగుసలు వినపడుతున్నాయి. సదరు నాయకుడు ఆశావహుల వద్దనుండి డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అదే బాటలో మరొక యూనియన్ నాయకుడి వ్యవహార శైలి నీ చూసి అధికారులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

**- రోజురోజుకు మితిమీరిపోతున్న ఆగడాలు...**

ఇదిలా ఉంటే సెక్యూరిటీ విభాగంలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ఉన్నతాధికారుల మెప్పుకోసం తన తోటి సెక్యూరిటీ గార్డులను విపరీతంగా వేధిస్తున్నాడని సెక్యూరిటీ గార్డు ఆరోపిస్తున్నారు. తనకు నచ్చిన వాళ్లకు నెలకి సుమారు 35 మాస్టర్ వరకు ఇస్తున్నాడని శాంతమూర్తి పై ఆరోపణలు వెల్లడవుతున్నాయి. తనకు సన్నిహితంగా ఉండే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ వద్ద నుండి బీరు బిర్యాని వసూలు చేస్తూ వాళ్లకు అధిక మాస్టర్లు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు శాంతమూర్తి పై విచారణ జరిపి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు సమానంగా మాస్టర్లు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ గాడ్స్ కోరుకుంటున్నారు. అడ్డదారిలో ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయంపై ఎస్ అండ్ పి సి కార్పొరేట్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ నీ వార్త ప్రతినిధి వివరణ కోరగా... తాము ఏ తప్పు చేయలేదని ఉన్నతాధికారుల సూచన మేరకే విధులు నిర్వహిస్తున్నామని వారు చెప్పిన విధాన పరంగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని వివరించారు.

**- నిద్రావస్తలో విజిలెన్స్ వ్యవస్థ...**

సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలన కోసం పటిష్టంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయగా అవినీతి, అక్రమాలు తమ కళ్ళకు కనబడడం లేదు అనే విధంగా విజిలెన్స్ అధికారులు వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సింగరేణి సంస్థ అన్ని విభాగాలలో విజిలెన్స్ అవగాహన సదస్సులు పేరుకే నిర్వహించడం తప్ప శాఖా పరంగా ఎటువంటి చర్యలు చేపట్టరు అనేది కార్మికుల్లో బలంగా నాటుకుపోయిన విషయం. సింగరేణి సంస్థలో జరిగే అవినీతి అక్రమాలపై నిగా పెట్టి పసిగట్టాల్సిన అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర విడనాడి సంస్థ మనుగడకు తోడ్పడాలని కార్మికులు వేడుకుంటున్నారు.




## కళా ఉత్సవ్‌లో ప్రతిభ చాటిన సర్వజ్ఞ విద్యార్థులు

**- ఉత్తమ ప్రతిభకు రాష్ట్ర స్థాయికి ఎంపిక**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 5, ప్రభాతవార్త:**




సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక కళా ఉత్సవ్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, సంస్థ కీర్తిని ఇనుమడింపజేశారు. వివిధ కళా రంగాల్లో అద్భుత ప్రదర్శనలిచ్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కిట్ విభాగం లో ప్రథమ స్థానం, వాయిద్య సంగీతం విభాగంలో ద్వితీయ స్థానం , శాస్త్రీయ, సనాతన విభాగంలో ద్వితీయ స్థానం, డ్రాయింగ్ విభాగంలో ద్వితీయ స్థానం. ఈ విభాగాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి నుండి నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, మన విద్యార్థులు జిల్లా స్థాయిలో చూపిన ఈ అద్భుత ప్రతిభ పాఠశాలకు మంచి పేరును తీసుకురావడమే కాకుండా, వారి భవిష్యత్తుకు చక్కటి మార్గనిర్దేశం చేస్తుంది. ప్రతి విద్యార్థిలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించడంలో సర్వజ్ఞ పాఠశాల ఎప్పుడూ ముందుంటుంది. రాష్ట్ర స్థాయిలో కూడా మన విద్యార్థులు విజయం సాధించి, పాఠశాల కీర్తిని మరింత ఇనుమాటింపజేయాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు విజేతలకు అభినంధనలు తెలియజేశారు.

## నవంబర్ 7న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**- భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మంలో 24 ఖాళీలకు ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 05, ప్రభాతవార్త :**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మం నందు సేల్స్ కన్సల్టెంట్స్(మేల్) 22, సర్వీస్ అడ్వయిజర్ 2 ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 7న శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం లలో పని చేసే విధంగా సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టుకు ఏదేని డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల 22 నుండి 30 వయస్సు కలిగిన యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల రూపాయలు ఉంటుందని అన్నారు. సర్వీస్ అడ్వయిజర్ ఉద్యోగాల ఖాళీలకు డీజిల్ మెకానిక్/ బిటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొత్తం 24 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## "వార్తకు స్పందన" - షాపులు తెరుచుకోవచ్చు

- ధాన్యం వాహనాలకు దారిస్తాం
- మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, నవంబర్,5: "పార్టీ ఆఫీస్ కోసం మా పొట్టలు కొడుతున్నారు" అనే శీర్షికతో





బుధవారం వార్త దినపత్రిక లో ప్రచురితమైన వార్తకు మణుగూరు డీఎస్పీ బి రవీంద్రా రెడ్డి స్పందించారు.గురువారం బారికేడ్స్ బందీఖాన లో పోలీస్ పహారా మధ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్న షాపులకు డీఎస్పీ విముక్తి ప్రకటించారు. షాపులు తెరుచుకొని వ్యాపారం చేసుకోవచ్చు అని షాపుల యజమానులకు శుభవార్త తెలిపారు. బారికేడ్స్ తొలిగించటం కుదరదని,ధాన్యం వాహనాలకు దారి ఇచ్చేందుకు పహారా సిబ్బంది అవకాశం కల్పిస్తారన్నారు.144 సెక్షన్ అమలులో ఉన్నందున నిబంధనలు పాటించాలని సూచించారు

## వైభవంగా కార్తీకదీపోత్సవం

- శోభాయమానంగా ఆలయాలు
- గోదావరి వద్ద ప్రతిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 5: కార్తీక మాసంలోనే పవిత్ర రోజైనా కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.అత్యంత వైభవంగా కార్తీకదీపోత్సవం ఆలయాలలో భక్తుల కోలాహలంతో జరిగింది. భక్తులు తెల్లవారుజామునే నదీ స్నానాలు ఆచరించి మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామం గోదావరి నది ఆనుకొని నిర్మించిన కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో భక్తులు కార్తీకదీపలు వేలిగింది ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా



కాకతీయుల కాలంలో సీతంపేట గ్రామంలో నిర్మించిన మరో శ్రీ రాజరాజేశ్వరి ఆలయం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకటలాడింది. దిగినేపల్లి, టీ కొత్తగూడెం జానంపేట మల్లారం,ఇ బయ్యారం,ఉప్పాక పినపాక గ్రామాల్లో ఆలయాలు రోజంతా భక్తులతో నిండిపోయాయి. సాయంకాలం శివాలయలు కార్తీకదీపలతో శోభాయ మానంగా మారాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.గోదావరి వద్ద స్నానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు తీసుకున్నారు.

## అభివృద్ధిపనులు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు


మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 05: మణుగూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బాంబే కాలనీ వరకు రూ.5.34 కోట్ల వ్యయంతో జరుగుతున్న రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణ పనులను బుధవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిదని ఇందు కోసం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ చూపారన్నారు. పనులు వేగవంతంగా నాణ్యతో జరిగేలా అధికారులు చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా గత పాలకులు ఈ పనులు పూర్తి చేయలేక పోయారని



వారి నిర్లక్ష్యం మూలంగా ఎన్నో ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివసైదులు, కాటబోయిన నాగేశ్వరరావు, కూరపాటి సౌజన్య, గాండ్ల సురేష్, చింతల కృష్ణ, మానస, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 05: అత్యంత హోరాహోరిగా జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్‌లోని బోరుబండ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో కార్తీక శోభ

- శ్రీ శైవ క్షేత్రాల్లో భక్త జనం
- అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు





మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్05: మణుగూరు మండలంలో ప్రజలు బుధవారం కార్తీక పౌర్ణమిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అత్యంత పవిత్ర మాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ శైవ క్షేత్రాలకు తరలి వచ్చి ఆది దేవుడు శ్రీ నీలకంఠేశ్వరుడిని దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శ్రీ శైవ క్షేత్రాలు భక్తజనంతో పోటెత్తినవి. దీంతోమణుగూరులో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. మండల ప్రజలు ఉదయాన్నే పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు అంచరించి దీపాలు వెలిగించి గోదావరిలో వదిలిపెట్టారు. అక్కడ నుండి తరలి వచ్చిన భక్తులు మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయం, మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో శ్రీ మహా శైవ క్షేత్రం,మణుగూరు ఏరియా పీవీ కాలనీలో శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శ్రీనీలకంఠేశ్వరున్ని దర్శించుకున్నారు. ఆది దేవుని అనుగ్రహం పొందేందుకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు,సహస్ర దీపారాధనలు నిర్వహించారు. ఆయా ఆలయాల నిర్వహాకులు భక్తులకు ఇబ్బంది కలగ కుండా సౌకర్యాలు కల్పించారు.మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గోదావరితో పాటు ఆలయాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో రేగా పర్యటన

- పలువురికి పరామర్శ

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 05:



అశ్వాపురం మండలంలో బుధవారం పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మొండికుంటలో అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి సతీమణి కొల్లు లక్ష్మమ్మ ఇటీవల హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహానికి రావడంతో వారిని పరామర్శించి, అదే గ్రామంలో బుధవారం ఎడ్ల సైదిరెడ్డి పరమపదించటంతో వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి , సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్,మిట్ట కంటి వెంకటరెడ్డి, వెంగళ బిక్షం రెడ్డి, వల్లభనేని వసంతరావు,ఎడ్ల ప్రతాపరెడ్డి, శ్యామల యాదగిరి రెడ్డి,శ్యామల పుల్లారెడ్డి,పాయం సీతారాములు, మొండికుంట గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాటి మన్మధ రెడ్డి, రామగిరి భాస్కర్, బీసీ సెల్ నాయకులు తాటిపాముల రమేష్ బొడ్డోజు రామాచారి, అంబటి కర్ర శ్రీను, పాయం ఎర్రయ్య, కళ్లెం సత్తిరెడ్డి, బిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కిటకిటలాడిన దేవాలయాలు

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 05 :



కార్తీక మాసంలో పవిత్ర రోజైన కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. అత్యంత వైభవంగా భక్తులు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొండికుంట లోని ఉమామహేశ్వర లింగ సమేత శ్రీ కోదండ రామాలయంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండే భక్తుల తాకిడి దేవాలయాలకు తగిలింది. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# వీరులకి మరణం లేదు వారుసదా చిరస్మరణీయులుగా నిలుస్తారు

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

టేకులపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జరపండి పిలుపులో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి చర్ప కృష్ణ అధ్యక్షతన టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద బుధవారం మండల నాయకులు సూరేపల్లి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానుద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడిత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ, వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను ప్రకటి వేళ్ళతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని, వారి త్యాగాలను వెలకట్టలేమని నూతన సమాజం కోసం అమరులు చూపిన త్యాగాల బాటలో పునరక్కితం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన చరిత్ర విప్లవకారులదని, వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, చారు మజుందార్ వీరితో పాటు కాచనపల్లిలో ఐదుగురు కామ్రేడ్స్ అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని, వారి ఆశయ సాధనలో ప్రయాణించాలని, అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేశారు, గోదావరి పరివాహక ప్రాంతంలో త్యాగాలతో అమరులైన విప్లవ వీరులు ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంమండల నాయకులు మీసాల రాములు, మోకాళ్ళ ప్రసాద్, చర్ప వెంకటేష్, పునికిపాటి ప్రభాకర్, చర్ప పెంటు, వట్టం సీతారాములు, చర్ప నారాయణ, కుంపటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

ఇల్లందు, నవంబర్, 5 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లాలో గల అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోరం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భాలయంలో ఉన్న స్వామివారికి పూజలు నిర్వహించారు. వీరితోపాటు పూజలో పాల్గొన్న నాయకులు మడుగు సాంబమూర్తి, చిట్టిబాబు, సదానందం, బోళ్ళ సూర్యం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ

టేకులపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:





టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగ ఆచార్యులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి, విజయ్ సాయి చక్రి చే సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతము ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ముద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పూజారి పవన్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయాల్లో దీపాలు వెలిగిస్తూ భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. దీపాలతో దేవాలయాలను శోభాయామనంగా అలంకరించారు.

# ఇందిరా భవన్ మీద తిరిగి కాంగ్రెస్ పతాకం ఎగరడం చారిత్రాత్మక ఘట్టం

## - మా ఆస్తి మా హక్కు అందుకే కాంగ్రెస్ శ్రేణులు తెగించారు, తిరగబడ్డారు: ముత్యమాచారీ

గుండాల, నవంబర్ 5 ప్రభాతవార్త :




మణుగూరులోని ఇందిరా భవన్ ను మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు కాంగ్రెస్ టికెట్ పై గెలిచి అనంతరం అధికార దాహంతో టిఆర్ఎస్ పార్టీలో చేరి బిఆర్ఎస్ భవన్ గా మార్చడానికి వ్యతిరేకిస్తూ తిరిగి కాంగ్రెస్ కార్యకర్తలు స్వాధీనం చేసుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం ఆచారి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బి ఫార్మ్ పై, కార్యకర్తల చెమటోడ్చిన చెమటచుక్కల కష్టంపై ఆనాడు రేగా కాంతారావు ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీని విడిచి నాటి గిళిళీ లోకి వెళ్లిన తరువాత, పార్టీకి ప్రతీకగా ఉన్న మణుగూరు ఇందిరా భవన్‌ను సైతం తెలంగాణ భవన్ గా మార్చి అక్కడి జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పులు చేర్పులు చేసిన విషయం అందరికీ తెలిసిందేఈ అన్యాయానికి, కాంగ్రెస్ కార్యకర్తలు ముగింపు పలుకుతూ పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లితీళిళీ పార్టీ జెండాలు, ఫర్నిచర్, బోర్డులు బయటకు తీసి, ఆ భవనంపై తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరవేయడం శుభపరిణామమని కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకు రావడం హర్షనీయమని, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో పేరుతో పినపాక నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన సందర్భంగా మణుగూరు కేంద్రంలో ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తల కృషితో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో స్పష్టం చేశారని, వారి మాటలకు, వారి ఆశయాలకు అనుగుణంగానే నేడు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ శ్రేణులు స్వాధీనం చేసుకున్నారని, ఈ పరిణామం కాంగ్రెస్ ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య సహకారం, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదిస్తోందని అన్నారు.

# దశదినకర్మలకు హాజరైన బిజెపి నాయకులు


టేకులపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు నవీన్ నాయక్ అమ్మ దశదినకర్మకు బిజెపి జిల్లా, మండల నాయకులు హాజరై వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూలమాలలు వేసి నివాళులర్పించి నవీన్ నాయక్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోడ పునియా నాయక్, మండల అధ్యక్షులు తేజావత్ శంభు నాయక్, సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం మండల కమిటి నాయకులు సురేష్ , జమాల్, వినోద్, బాలకృష్ణ పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

## - బానోత్ హరిప్రియ నాయక్





**ఇల్లందు అర్బన్, నవంబర్ 5, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తధ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే , ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవా రం జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకి మద్దతుగా యూసుఫ్ గూడా ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారి.. నేతృత్వంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి నేతాజీ నగర్, యూసుఫ్ గూడా, వెంకటాద్రి నగర్ లో విస్తృత పర్యటన పర్యటన నిర్వహించి, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ విజయ దంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాలు నాయక్, యూసుఫ్ గూడె ఇంచార్జ్ యూసుఫ్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు యువజన నాయకులు, గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వార రమేష్, భుఖ్య సురేష్, ఇంతియాజ్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్‌లో పేట కాంగ్రెస్ నాయకుల ప్రచారం

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 5 (ప్రభాతవార్త): అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి




నవీన్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రచారంలో పేట కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రచారం జరిపారు. ఈ ఉప ఎన్నికకు జూబ్లిహిల్స్ లోని రహమత్ నగర్ ప్రాంతానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రాతినిధ్యం వహిస్తుండగా డోర్ టు డోర్ చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల నాయకులు తుమ్మ రాంబాబు, బండి చెన్నారెడ్డి, మిండా హరిబాబు, ఆకుల శ్రీను, నార్లపాటి దివాకర్, కరీం, నాగు, నాగ కిషోర్, ముర్తుజ, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుక

### శివాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

### ఘనంగా జ్వాలా తోరణం

దమ్మపేట, నవంబర్ 5 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపధ్యంలో తెల్లవార్చురామున 4గంటల సమయం నుండే భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామి వారికి అభిషేకాలను తేనె, ఆవుపాలు, విభూది, పళ్ళరసాలు, కొబ్బరినీళ్ళు,



పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవోపేతంగా నిర్వహించారు. దీంతో ఆలయాలు హరహర నామ స్మరణతో మారుమ్రోగాయి. పట్టణ పరిధిలోని శివాలయం, సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, సాయిబాబా ఆలయం, గణపతి దేవాలయంతో పాటు మండల పరిధిలోని శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అదే విధంగా ఆలయాల వద్ద తెల్లవారుజామునుండే భక్తులు దీపారాధనలు చేయడం జరిగింది. పలువురు భక్తులు పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి పూజలు చేసి మొక్కు బడులు చెల్లించుకునాఉ. సాయంత్రం ఆలయాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఇదిలా ఉండగా స్థానిక శివాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని జ్వాలా తోరణంను ఘనంగా జరిపారు. భక్తులు పలువురు పాల్గొని తిలకించారు.





## అమరుల స్వప్నాల సాకారం కోసం సమర సంకేతం అవుదాం

### మాస్కలెన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం పిలుపు

దమ్మపేట, నవంబర్ 5 (ప్రభాతవార్త): అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర సంకేతాలవుదామని సిపిఐఎంఎల్ మాస్కలెన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం పిలుపునిచ్చారు. బుధవారం దమ్మపేట మండలంలోని సుధావల్లి, పాత చీపురుగూడెం, లంకలపల్లి, ఎర్రగుంపు గ్రామాలలో అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ క్రమంలో కూరం ప్రసాద్, కొరస వెంకటేశ్వరావు, కొరస నాగమణి, సోడం వెంకటేశ్వరరావు, వగ్గేల రాజులు, పొట్ట




నాగేశ్వరావు, వగెల ప్రసాద్, సోడెం నాగేశ్వరరావు, వగెల నరేష్ ల నాయకత్వంలో 50 కుటుంబాల వారు మాస్ లైన్ లో చేరారు. వీరికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పార్టీ కండువాలు కప్పి సాదరంగాపార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా భిక్షం మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో తమ ప్రాణాలర్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అర్హులైన అందరికీ అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లను పేదలందరికీ ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, తామ రాముడు, కుంజ కాంతారావు, కేసరి వెంకటేష్, కొండ్రు లక్ష్మి, గంగాధర నాగమణి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌ను పరామర్శించిన పేట నాయకులు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 (ప్రభాతవార్త):



రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును అశ్వారావుపేట పట్టణ బిఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులైన నేపధ్యంలో వారి గృహానికి అశ్వారావుపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మోహన్‌లు వెళ్ళారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు.

## జూబ్లీహిల్స్ లో కామేపల్లి బి ఆర్ ఎస్ నాయకులు ప్రచారం

కామేపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త): కామేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు బుధవారం జూబ్లీహిల్స్ లోపార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయా న్ని కాంక్షి స్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.ఇల్లందు నియోజకవర్గ మాజీ శాస న సభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు మాజీ సభ్యురాలు మాలోత్ కవిత సూచనల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మాగంటి సునీత విజయం తథ్యమన్నారు.ఆమె గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదన్నారు.ఈ ప్రచార కార్యక్ర మంలో కామేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చ య్య,మండల ప్రధాన కార్యదర్శి కాంట్రాల రాంబాబు,మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,మండల ఉపా ధ్యక్షులు సామా మోహన్ రెడ్డి,వడియాల కృష్ణారెడ్డి,మూడు కృష్ణ ప్రసాద్,రాయల వెంకన్న,అజ్మీర రాజు,పుచ్చకాయల బాబు, లకావత్ భీమా,జాటోత్ జాయి లూసి, గద్దం వెంకన్న,ఆదూరి ప్రసాద్,పాలెం మధు,అజ్మీర కుమార్,కడారి సైదులు, మొర్రి మేకల నాగయ్య,కడారి పరమేష్, శ్రీను,నిమ్మల సైదులు,పుచ్చకాయల ఉదయ్,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నా రు.




## కారం కు జాతీయ ఎస్టీ కమిషన్ పిలుపు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త): ఆయిల్ ఫెడ్ సంస్థ నర్సరీలో ఆఫ్ టైప్ మొక్కలు పెంచి 2016లో రైతులకు సరఫరా చేసిన మొక్కలు కాపు రాలేదని అశ్వారావుపేట ఆయిల్ ఫెడ్ సంస్థ పై 18 3 2025న జాతీయ ఎస్టీ కమిషన్ కు గిరిజన నాయకుడు కారం శ్రీరాములు ఫిర్యాదు చేశారు. ఆయిల్ ఫెడ్ ఎండిని ఎస్టీ



కమిషనర్ ఆయిల్ ఫామ్ గిరిజన రైతుల సమక్షంలో విచారణ నిర్వహిస్తూ వాస్తవ రిపోర్టుతో హాజరై రైతుకు న్యాయం చేయాలని కమిషన్ ఆదేశించిందన్నారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ఐఐపీఆర్ సంబంధించిన శాస్త్రవేత్తలు పామాయిల్ రైతుల తోటలు పరిశీలించటం జరిగింది. ఆ రిపోర్టుతో ఆయిల్ ఫెడ్ అధికారులను ఎస్టీ కమిషన్ ముందు హాజరుకావాలని ఆదేశించిందన్నారు. ఎస్టి కమిషన్ పిలుపుమేరకు ఈనెల ఏడో తేదీన హైదరాబాదు దిల్ కిస్ గెస్ట్ హౌస్ కి హాజరవుతానని తెలిపారు. నర్సరీలో అక్రమాలు నిర్వహించిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, ఫేక్ ఎఫ్ కార్డు తో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేయనున్నట్లు కారం శ్రీరాములు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతానని తెలియజేశారు.

## వేదాంతపురంలో పారిశుద్ధ్య పనులు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వేదాంతపురం గ్రామపంచాయతీలో గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పంచాయతీ అధికారులు పెద్ద ఎత్తున బుధవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్త కుప్పలను తొలగించేందుకు పంచాయతీ యంత్రాంగం డోజర్ సహాయంతో శుభ్రత చేపట్టారు. ప్రధాన రహదారి, పాఠశాల రోడ్, అంగన్‌వాడీ సమీపం, కాలనీల్లోనూ పిచ్చిమొక్కలు విస్తరించి ఉండటంతో



స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో వెంటనే చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతే ప్రజారోగ్యానికి మూలం అని రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కలు, మాత్రమే కాకుండా దోమల పెరుగుదల, కీటకాల ఆశ్రయం అవుతున్నాయని వాటిని తొలగించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు కలిసి ఈ శుభ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ వేదంతాపురం గ్రామస్తులు, పంచాయతీ అధికారులను అభినందించారు. అదే విధంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు నిరంతరంగా కొనసాగితే గ్రామం మరింత అందంగా మారుతుందని అన్నారు.



# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.

**ఏన్కూరు,నవంబర్ 05, ప్రభాతవార్త :**

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు.ఇది మహా శివరాత్రి తో సమానమైన పుణ్య దినం. ఈ పర్వదినాన్ని త్రిపుర పూర్ణిమ..దేవ దీపా వళి అని కూడా అంటారు.కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత మహిమాన్విత మైందని పురాణాలు చెబుతున్నాయి..శివుడికి ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి పర్వది నాన్ని పురస్కరించుకొని మండలంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఆధ్యాత్మిక వెలుగులు..పంచే కార్తీక పౌర్ణమి..నింగిలోకి..చుక్కలతో పోటీ అన్న ట్లు ఇండ్లు..ఆలయాల వద్ద దీపాలను వెలిగించే రోజు హైందవ కుటుంబాలు ఈ వే డుకలను భక్తిశ్రద్ధతో నిర్వహించారు.మహిళలు వేకువ జామునే నిద్రలేచి కాలవల్లో.. స్నానాలు ఆచరించి ఇండ్లను శుభ్రపరచు కొని..ఇంటికి కొబ్బరి మట్టలతో తోరణాలు కట్టుకొని..ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు.బురదరాఘవాపురం గ్రామ ములో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి..ఏన్కూరు గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీశ్వర స్వామి శివాలయాలలో.. శివలింగాలకు అభిషేకాలు..ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాలలో సత్యనారాయణ స్వామి వ్రతాలు..సామూహిక కుంకుమార్చన లు..దీపోత్స వం నిర్వహించారు.రోజంతా ఉపవాసం ఉండి..సాయంత్రం 365 ఒత్తు ల దీపాన్ని వెలిగించారు.అలాగే అరటి దొన్నలపై నూనె పోసి దీపం వెలిగించి..నాగా ర్జున సాగర్ కాల్వ జలాల్లోకి వాటిని వదిలారు.ఇంట్లో తులసి కోట..ముందు దీపాలు వెలిగించారు.కార్తీక పౌర్ణమి రోజున శి వాలయాలలో దీపారాధనతో..ముక్కోటి దేవ తలను పూజించినంత ఫలితం కలుగు తుందని..సకల పుణ్య నదుల్లో..స్నానం చేసినంత ఫలితం దక్కుతుందని ప్రతి సంవ త్సరములో కార్తీక మాసంలో..ఉసిరితో పూ జలు నిర్వహించడం ఆనవాయితీ అని కార్తీక మాస పూజల ద్వారా సకల శ్రేష్టాలు.. అమ్మవారి చల్లని చూపు కలుగుతాయని..మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం పూ ర్వక రుద్రాభిషేకం..ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించినట్లయితే కోటి జన్మల పుణ్య ఫలం ప్రాప్తిస్తుందని పురోహితులు మేడూరి కిరణ్ కుమార్..మేడూరు కిషోర్ కుమా ర్ అన్నారు.ఆలయాలలో..శివాలయాలలో సహస్ర దీపోత్స వం నిర్వహించారు.అదే విధంగా మండలంలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గు ట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి..పద్మావతి అమ్మవారి దేవాలయంలో గార్ల ఒడ్డు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో..హిమం నగర్ గ్రామం లో శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో.. ఏనుకూరు..తిమ్మారావు పే ట..తూతక్కలింగన్నపేట గ్రామాలలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాలలో..శి రిడి సాయి బాబా మందిరంలో..చెరువు కట్ట బజారులోని దక్షి ణముఖ భక్తాంజనేయ స్వామి దే వాలయంలో మహిళలు..భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు.దీంతో మండలంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.



## అధికారులు బోరు మరమ్మతు చేయించారా?

### కాలనీవాసులు ఆవేదన

**కారేపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త**

కొన్ని రోజులుగా చేతి బోరు పనిచేయకపోవడంతో నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు మా సమస్యను గుర్తించి తక్షణమే బోరు మరమ్మతు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న అధికారులు ఎవరూ ఇంతవరకుపట్టించుకోలేదని కారేపల్లి గ్రామానికి చెందిన బీసీ కాలనీ వాసులు వాపోతున్నారు. వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ ఐదవ బజారులో బోరు మరమ్మతు చేయకపోవడంతో నీళ్ల కోసం స్థానిక కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ బోరు నీరు తాగునీటికి స్థానిక కుటుంబాలు వినియోగించుకుంటున్నారు. అయితే బోరు పరికరాలు పూర్తిగా తుప్పు పట్టడంతో నేడు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయమై గత నెల అక్టోబర్ 13వ తేదీన ప్రజావాణిలో అధికారులకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ బోరు ద్వారానే మంచినీటిని వినియోగించుకుంటున్నామని తెలుపుతూ నేడు శిథిలావస్థకు చేరుకున్న బోరుకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను వేడుకున్న ఇప్పటివరకు ఏ అధికారి పట్టించుకోలేదని కాలనీ ప్రజలు తమ గోడును బుధవారం విలేకరులకు తెలిపారు. కాలనీవాసుల





తాగునీటి ఇబ్బందులు గుర్తించి అధికారులు ఇప్పటికైనా బోరు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర

### భక్తులతో పోటెత్తిన శివాలయాలు దేవాలయాలు

**వైరా టౌన్ నవంబర్ 5 (ప్రభాతవార్త)**

వైరాలో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు శివాలయాల్లో దేవాలయాల్లో కిటకిటలాడారు.వైరా పట్టణం మరియు మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరాలోని పూర్వ పాత శివాలయం శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం స్నానాల లక్ష్మీ ్మపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం స్వయంభు లింగేశ్వర స్వామి దేవాలయం పల్లిపాడు శివాలయాలలో వైరా శ్రీ కోదండ రామాలయం శ్రీ షిరిడి సాయిబాబా మందిరం శ్రీ వరసిద్ధి వినాయక మందిరం లో భక్తులు తెల్లవారుజాము నుంచి పోటెత్తారు.నాలుగు గంటల సమయం నుండే ఆలయాల్లో బారులు తీరారు.పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు“ స్వామి వారికి అభిషేకాలు తేనే ఆవుపాలు విభూది పళ్ళ రసాలు కొబ్బరి నీళ్ల పువ్వులు“ తదితర దవ్యాలతో వైభవపేతంగా అభిషేకాలు నిర్వహించారు.దేవాలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీనితో ఆలయాలన్నీ ఓం నమశ్శివాయ నామస్మరణతో దేవాలయాలు మారుమోగిపోయాయి.కార్తీక పౌర్ణమి రోజున దీపాలు వెలిగించే సాంప్రదాయం ఉండటంతో మట్టి ప్రమిదలు పాటు నూరు వత్తులు ఉసిరికాయలు“ అరటి బోదెలు పూజా ద్రవ్యాలతో 365 వ త్తులతో దీపాలు వెలిగించారు.ఆలయాల్లో భక్తులు రాక కోసం సకల ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.






## సామినేని రామారావును హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**సిపిఎం డిమాండ్ కామేపల్లి,నవంబర్ 5 ప్రభాతవార్త:**

సామినేని రామారావు హత్యపై పోలీసు లు సమగ్ర విచారణ నిర్వహించి దోషుల ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించా లని కామేపల్లి సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది.సిపిఎం మండల కమి టీ



ఆధ్వర్యంలో కామేపల్లి మండల కేం ద్రంలో సామినేని రామారావు హత్యపై బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను మాట్లాడుతూ హత్య రాజకీయాలు చేయడం సరైనది కా దన్నారు.రామారావును హత్య చేయటం చాలా దారుణమని తీవ్రంగా ఖండించా రు.హత్య చేసిన దుండగులను పోలీసు లు వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసు కోని కఠినంగా శిక్షించాలని ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాఅన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.లేని ఎడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళ నలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమి టీ సభ్యులు బాలకృష్ణ,ఏర్పుల శాంత య్య,సత్యనారాయణ,ఎస్ కె హుస్సేన్, కిన్నెర రామచంద్రయ్య,రామకృష్ణ,వీరభ ద్రం,నరేష్,లావుడియా బావుసింగ్,రాయల.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన కామేపల్లి బి ఆర్ ఎస్ నాయకులు

**కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:**

మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను కామేపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు బుధవారం పరా మర్శించారు.హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మృతి చెంద టంతో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత సారథ్యంలో మండల నాయకులు హైదరాబాదులో హరీష్ రావును కలసి పరామర్శించారు.ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అ ర్పించారు.పరామర్శించిన వారిలో బిఆ ర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాసరావు,సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్,కాత్రాల రాంబాబు, మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, మాజీ వైస్ ఎంపీపి అజ్మీర విజయలక్ష్మి ్మ రాజు,ఆదూరి ప్రసాద్,పాలె మధు,లాకా వత్ భీమా,ధారావత్ నాగేశ్వరరావు,పు చ్చకాయల ఉదయ్,పుచ్చకాయల బాబు, అజ్మీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...

**- అధ్యక్ష కార్యదర్శులుగా లక్ష్మణ్, వెంకటేష్..**



సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త: పి. డి. యస్. యూ ఖమ్మంజిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ దిగువ తెలిపినవారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృద్వి బుధవారం పత్రికలకు తెలిపారు. సత్తుపల్లి పట్టణం లో జరిగిన పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలలో జరిగిన ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహాసభలలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా తిప్పరపు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు గా గోలుసు. వినయ్, శశికిరణ్, షిలార్ పాషా సహాయ కార్యదర్శులు గా యశ్వంత్, సాధిక్, రఘు కోశాధికారి కీర్తి లతో పాటు రెండు కోప్షన్ తో 11మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపటి పృథ్వి, తెలిపారు. ఈ సందర్భంగా పి. డి. యస్. యూ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ వెంకటేష్ లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అహర్నిశలు విద్యార్థులతో మమేకమై ఉద్యమాలు నిర్మిస్తామన్నారు ఖమ్మం జిల్లా కు యూనివర్సిటీ సాధన తో పాటు దేశ, రాష్ట్ర వ్యాప్తంగాప్రభుత్వయూనివర్సిటీ ల అభివృద్ధి, యూనివర్సిటీ ల సమస్యల పరిష్కారం, కోసం విద్యార్థి, మరియు ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కోసం ప్రగతిశీల శక్తులను ఐక్యం చేస్తూ పోరాటం ముందుకు తీసుకు పోతాంఅన్నారు. పాలకవర్గాలు అవలంబిస్తున్న విద్యార్థి, యువజన ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థులను సంఘటితం చేయడంలో ఉద్యమాల నిర్మించడం లో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేస్తాన్నారు. పిడిఎస్యు యూ కమిటీ మా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పిడిఎస్యు యూ సంఘ దేశ, రాష్ట్రలా వ్యాప్తంగా బలోపేతం చేస్తూ పెరుగుతున్న మతోన్మాదంపై ఫాసిస్టు దొరలపై ప్రగతిశీల ఉద్యమాలునిర్మిస్తామన్నారు. విద్యార్థులు పాలకవర్గాల అవలంభించే విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి డి ఎస్ యు, వామపక్ష విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటాలు నిర్మిస్తాం అన్నారు.




## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం..

**- ఈ నెల 6,8న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి...**

**- ఎస్‌సిసిడబ్ల్యూ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య.....**



సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త: సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెకు పిలుపునిస్తామని అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య యాజమాన్యానిహెచ్చరించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి కేంద్రంగా నడుస్తున్న సింగరేణిలో కార్మికులు పలు సమస్యలనుఎదుర్కొంటున్నారని వాటినితక్షణమేపరిష్కారం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని కోరారు. అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపనచేస్తుందనిరీజియన్ లో ఉన్న వికె కోల్ మైన్ లో సింగరేణి కార్మికుల ద్వారానే బొగ్గును వెలికి తియ్యాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6న అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాలతో పాటు , 8న జీఎం కార్యాలయాల వద్ద జరిగే భారీ ధర్నాకు కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలని రంగయ్య పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగాఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజాల స్థలం తో పాటు రూ.30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగాలుకల్పించాలని, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చెయ్యాలనే నిబంధన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించిందన్నారు. రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్మికులు హక్కుల సాధనలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. అనంతరం సత్తుపల్లి కి మొట్టమొదటగా జీఎం గా పదవి బాధ్యతలు చేపట్టిన చింతల శ్రీనివాస్ ని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సీనియర్ నాయకులు దండు ఆదినారాయణ, దార బీమయ్య, సూర్యప్రకాష్, నర్సింహారావు, భరణి, చారి, నరేందర్, బిసుధాకర్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లిలో ఈనెల 15న లోకఅదాలత్..




సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీన సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో లోక ఆదాలత్ నిర్వహించనున్నట్లు సత్తుపల్లి ఆరవ అదనపు జడ్జి ఎం శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో పెండింగ్లో ఉన్న పెద్ద సంఖ్యలో కేసులను వేగవంతంగా పరస్పర సమ్మతితో పరిష్కరించడానికి లోక్ ఆదాలత్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజలు పెద్ద మొత్తంలో కోర్టు ప్రక్రియల కు హెచ్చించే సమయం, ఖర్చులు తగ్గడానికి కూడా ఈ కార్యక్రమంఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లోక్ అదాలత్ లో ముఖ్యంగా సివిల్ వివాదాలు, కుటుంబ వ్యవహారాలు ,ట్రాఫిక్ కేసులు, బ్యాంకింగ్ ,ఫైనాన్స్ కు, సంబంధించిన లిటిగేషన్ చిన్నపాటి క్రిమినల్ కేసులు, వంటి ఎన్నో కేసు లను పరిష్కరించే అవకాశం ఉందని జడ్జి శ్రీనివాస్ అన్నారు. వివాదాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరుతున్నారు. అలాగే లోక ఆదాలత కు, సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని కోర్టుసిబ్బందిన్యాయవాదులతో సమన్వయంగా పనులు జరుగుతున్నట్లు జడ్జి శ్రీనివాస్ తెలిపారు.

## మంత్రి తుమ్మల అనుచరుడు గుండు పుల్లయ్య మృతి....



సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు గుండు ఉమామహేశ్వర రావుతండ్రి గుండు పుల్లయ్య బుధవారం మృతి చెందారు. ఆర్యవైశ్య ప్రముఖులు గుండు పుల్లయ్య రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితులు రాజకీయంగా తుమ్మలతో సుదీర్ఘకాలం ప్రయాణం చేసిన పుల్లయ్య మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పుల్లయ్యకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు సంతానం. ఆయన మృతి పట్ల సత్తుపల్లి ఆర్యవైశ్య మండల పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ , కొత్తూరు ప్రభాకర్ రావు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పర్వదినం





కల్లూరు, నవంబర్ 05, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని శివాలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు శివాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి .కార్తీక దీపాలు వెలిగించి దీపారాధన చేశారు. కార్తీక పౌర్ణమి ఒక విలక్షణమైన పర్వదినము సాహితీ ప్రియులకు ఆధ్యాత్మికవేత్తలకు సామాజిక ప్రియంబావులకు సమానంగా ఆనందాన్ని పంచి ఇచ్చే పండుగ కార్తీక పౌర్ణమి ఈ సందర్భంగా మండలంలోని కల్లూరు లోని పుల్లయ్య బంజర రోడ్డులో శివాలయం, ఎన్ ఎస్ పి క్రాస్ రోడ్డులో ఉన్న వీరభద్రుని దేవాలయం, కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కనకగిరి శివాలయం, వీరభద్రుని దేవాలయం చిన్న కోరుకొండి లింగాల వీరభద్రుని దేవాలయం రావికంపాడు లోని గంగ దేవర దేవాలయం లలో ప్రత్యేక అభిషేకపూజా కార్యక్రమాలు దీపారాధనలు తో శివాలయాలు మార్మోగాయి ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలతో పాటు భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు యాదగిరి, సురేష్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రికి పోటెత్తిన భక్త జనం

**- ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు శివ నామస్మరణతో మారుమ్రోగిన నీలాద్రి**

**- చంద్రశేఖరుడి రూపంలో దర్శనమిచ్చిన నీలాద్రీశ్వరుడు**



పెనుబల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం నీలాద్రికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే భక్తులు వేలాదిగా తరలివచ్చి, దీపాలు వెలిగించి, స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. పౌర్ణమి ఘడియాలు సాయంత్రం గం. 6.50కు ముగియనుండటంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి దీపాలను వెలిగించి, నీలాద్రీశ్వరుడి వద్ద జరుగుతున్న జ్వాలా తోరణం, గంగా హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా తొలిసారి నీలాద్రీశ్వరుడిని ప్రత్యేకంగా చంద్రశేఖరుడి రూపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తుల దర్శనార్థం స్వామివారిని భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రజనీకుమారి, ఆలయ కమిటీ ఛైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, అర్చకులు పవన్ శర్మ, పాలకవర్గ సభ్యులు మిట్టపల్లి నరేంద్రతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు

*నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి సందర్బంగా రాజేశ్వరపురం గ్రామం నందు జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండో రోజైన బుధవారం కబడ్డీ క్రీడా పోటీలను ఆగ్రామ ప్రాధమిక వ్యవసాయ సహకార



పరపతి సంఘం చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి ప్రారంభించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో సందడిగా మారింది. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. పలు జట్ల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా తన్నీరు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతీ ఏటా అనవాయితీగా గ్రామంలో గ్రామీణ క్రీడలను నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు . ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య. కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు, మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, నాయకులు ఇస్లావత్ బాలాజీ, యం.సుధీర్, పగిళ్ల ఆశోక్ , వెంకన్న, రెడ్డబోయిన నవీన్; ఎన్. బాబు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని నెమలి జ్యోత్స్న

*నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:*

నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థిని నెమలి జ్యోత్స్న ఎంబీబీఎస్ సీటు సాధించటంతో రాయగూడెం గ్రామస్తులు అభినందించారు. బుధవారం విద్యార్థిని నెమలి జ్యోత్స్న ను ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన నెమలి వెంకటేశ్వర్లు రేణుక దంపతుల కుమార్తె నెమలి జ్యోత్స్న ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటును సాధించింది. వ్యవసాయ కూలీ పనులు చేసుకుని



జీవనం సాగిస్తూ తల్లిదండ్రులు కూతురు జ్యోత్స్నను కష్టపడి చదివించారు. వారి కష్టంను వృధా కాకుండా సీటు సాధించింది. 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు రాయగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదివారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బెస్ట్ అవెయిల్ బెల్ ద్వారా ఖమ్మం లోని సెంట్ జోసెప్స్ స్కూల్ చదివారు. పదో తరగతి లో 100కు 100 మార్కులు సాధించి ప్రగతి సాధించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికలలో ఇంటర్ మీడియట్ చదువు పూర్తి చేసి 966 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. నీట్ లో రాష్ట్ర స్థాయిలో 5వేల ర్యాంకు సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. దీంతో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. వైద్యాధికారిగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ పెద్దలు నంబూరి రామారావు, సూరేపల్లి రామారావు, సూరేపల్లి ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పూజారి సాకారంతో సామూహిక షష్టిపూర్తి

### 35 జంటలను నూతన వస్త్రాలతో సత్కరించిన పూజారి...

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త :*

మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో గ్రామ పురోహితుడు కాశవజ్జల పురుషోత్తం శాస్త్రి సహకారంతో గ్రామంలో 65 ఏండ్లు నిండిన



వృద్ధ దంపతులకు 35 జంటలకు కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం గ్రామంలోని రామాలయంలో షష్టిపూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 35 జంటలకు నూతన వస్త్రాలు ,శాలువాలు, పూలదండలను తన సొంత ఖర్చులతో తీసుకువచ్చి వారితో షష్టి పూర్తి చేయించారు. వృద్ధ దంపతుల చేత ఒకరికొకరికి దండలు మార్పించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం చేయించారు. పూజానంతరం 35 జంటలను పూజారి కాశవజ్ఝల పురుషోత్తం శాస్త్రి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామంలో వృద్ధ దంపతులను గుర్తించి వారికి తన సొంత ఖర్చులతో షష్టి పూర్తి చేయించిన గ్రామ పూజారి పురుషోత్తం శాస్త్రిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :*

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకొని బుధవారం నేలకొండపల్లి లోని శ్రీ ఉత్తరేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయం, శ్రీవైద్యనాథస్వామి దేవాలయంల నందు కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా శివాలయాల్లో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది. శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శైవక్షేత్రాలకు భక్తులు భారీగా తరలి వచ్చారు. ఆలయాల్లో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శివనామ స్మరణతో దేవాలయాల ప్రాంగణాలు మారుమోగాయి. తెల్లవారు జాము నుంచి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి శివయ్యను దర్శించుకునేందుకు దేవాలయాల్లో బారులు దీరారు. అభిషేకాలు, కుంకుమార్చనలు, ఉసిరి చెట్టుకు మహిళలు పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. 365 ఒత్తులను భక్తులు వెలిగించారు. శివునికి దీపారాధన జరిపితే పుణ్యం లభిస్తుందని భక్తి భావంతో మహిళ భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.






## ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా గుర్రం కాంతారావు, గౌరవాధ్యక్షులుగా బత్తినేని రంగారావు

*ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త*

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఖమ్మం జిల్లా 47వ జిల్లా మహాసభలు ఈనెల 19,20వ తేదీల్లో మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాయుడుపేట వద్ద గల భారత్ బాల మందిర్ పాఠశాలలో బుధవారం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షుడిగా బేబీఎం పాఠశాల కరస్పాండెంట్ గుర్రం కాంతారావు, గౌరవాధ్యక్షులుగా మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బత్తినేని రంగారావును నియమించారు. ఈ సందర్భంగా గుర్రం కాంతారావు మాట్లాడుతూ....ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ మహాసభలు పాలేరు



నియోజకవర్గంలో నిర్వహించడం మొదటిసారని, ఈ మహాసభలు విజయవంతం అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బత్తినేని రంగారావు మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, భౌతిక దాడులు, హత్యలు, కేసులు, నిర్బంధాలు, జైలు జీవితాలు ఎదుర్కొని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను నింపేందుకు ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. రూరల్ మండలంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు పాలేరు నియోజకవర్గంలోని పూర్వ, ప్రస్తుత ఎస్ఎఫ్ఐ నాయకులందరూ సహకరించి మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆహ్వాన సంఘంలో ఉపాధ్యక్షులుగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ రాష్ట్ర నాయకులు కొప్పిశెట్టి సురేష్, రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కాంట్రాక్టు లెక్చరర్స్ జిల్లా నాయకులు మల్లయ్య, మాజీ జడ్పీటీసీ పి.మోహన్ రావు, కమిటీ సభ్యులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి భాగం హేమంత్, కేవీపీఎస్ డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, రావులపాటి నాగరాజు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలం ఉమేష్, గాదే వరుణ్ కుమార్, డివిజన్ నాయకులు ఖాసీం, నవదీప్, రాజేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం

### కండికల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు!! పిలుపు

*నేలకొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త.:*

కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గీత కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈ సభలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే లేడన్నాడు. సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికుల హక్కుల సాధనకై జరిపిన పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలను పరిష్కరించుకోగలిగామని, అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని, ఎక్స్గ్రేషియా పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న హక్కుల సాధనకై సమస్యల పరిష్కారానికి ఈనెల 28, 29, 30 తేదీలలో సూర్యాపేటలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, గౌడ సంఘం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోడపట్ల కార్తీక్ ప్రసంగించారు. అనంతరం 15 మంది సభ్యులతో కూడిన సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ సలహాదారునిగా కాసాని నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా యడవల్లి హనుమంతు, అధ్యక్షులుగా గుండు వీరభద్రం, ఉపాధ్యక్షులుగా యడవల్లి వీరస్వామి, మారగాని చిన్నబ్బాయి, ప్రధాన కార్యదర్శిగా పొన్నం శివరాజ్, సహాయ కార్యదర్శిగా కలకుండ్ల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా కొండా నాగయ్య, కారంగుల వీరబాబు, పోలంపల్లి వీరయ్య, కళ్లెం శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# పోరు వీరుని చరిత్రకు అక్షర రూపం..!

**సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**హత్య రాజకీయాలతో ప్రజా పోరాటాలని ఆపలేరు......!**

**సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ......**

**కమ్యూనిస్టులపై నేటికీ కొనసాగుతున్న దాడులు నిర్బంధాలు......**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**ఉద్వేగబరితంగా సాగిన అమరజీవి బత్తుల భీష్మారావు 40వ వర్ధంతి పుస్తకావిష్కరణ సభ**

భద్రాచలం, ప్రభాతవార్త

ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బూడిద భూస్వామి పెట్టుబడి దారి దోపిడీ నుండి బలహీన వర్గ ప్రజలను రక్షి  ంచేందుకు ఉద్యమ పాఠాలు నేర్పించి పోరాటాల బాటలో నడిపించి భద్రాచలం ఏజెన్సీలో విప్లవ పునాదులను నిర్మించిన బత్తుల భీష్మారావు పోరాట చరిత్రను ఆయన సతీమణి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు హైమావతి అక్షర రూపాన్ని ఇవ్వటం అభినందనీయమని సాహసోపేతంగా జీవించిన వారే వీరోచిత మరణం పొందుతారు అనటానికి బండారు చంద్రరావు భీష్మారావ్ శ్యామల వెంకట్ రెడ్డి వంటి నాయకులే ప్రత్యక్ష నిదర్శనం అని సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. భీష్మ రావు 40వ వర్ధంతి సభ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 1985 నవంబర్ 5న విప్లవం కోసం పనిచేసే భీష్మ రావు, చంద్రరావుని అత్యంత కిరాతకంగా హత్య చేసి విప్లవానికి పుట్టిన వికృత శిశువులు అని పీపుల్స్ వారు మరోసారి రుజువు చేశారని తమ్మినేని విమర్శించారు. నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు నాయకులపై నిర్బంధాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇన్ని నిర్బంధాలు ఎదురైనా ఎంతమంది నాయకులను హతమార్చిన ఈ దేశానికి ప్రత్యాయం కమ్యూనిస్టులేనని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదానికి కమ్యూనిజం పరిష్కారం అని తమ్మినేని స్పష్టం చేశారు. అధికారం కోసం బిజెపి ఎంతకైనా దిగజారుతుంది అనటానికి ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం నుండి చివరికి ఓటర్లను మాయం చేస్తే స్థితికి దిగజారారని బీహార్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో 64 లక్షల ఓట్లను చోరీ చేశారంటే బిజెపి రాజకీయ దిగజారుతనం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అధికారం కోసం కావలసిన అడ్డదారులన్నీ తొక్కే బిజెపిని నివారించేందుకే ఇండియా బ్లాక్ ని ఏర్పాటు చేశామని అన్నారు. అమరవీరుల పోరాట చరిత్రను అధ్యయనం చేస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ పార్టీని అభివృద్ధి చేయడమే మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని తమ్మినేని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



**హత్యా రాజకీయాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు......! : సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

80 దశకంలోనే అంటరానితనంపై భీష్మ రావు చంద్రరావు వంటి కమ్యూనిస్టు నాయకులు ఉద్యమాలను నిర్మించాలని ఓపక్క బూర్జవ భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నిర్మించారని అటువంటి విప్లవ వీరులను అంతమొందించి విప్లవాని అణిచివేయాలనుకోవడం పగటి కలలేనని ఒక వీరుడు మరణిస్తే వందల మంది విప్లవకారులు పుట్టుకొస్తారని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భీష్మ రావు వంటి విప్లవ నాయకుల చరిత్రలు ఈ నేటి తరం యువతకు తెలుసుకునేందుకు పుస్తక రూపంలో వారి చరిత్రను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులను విస్తరించకుండా నివారించేందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతు ఇచ్చిందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చులు పెట్టి మత రంగులు పూసి కుల మతాల మధ్య విభేదాలు సృష్టించి అధికారం నిలుపుకోవాలని బిజెపి చూస్తుందని అటువంటి బిజెపి ఎత్తుగడలకు కమ్యూనిస్టులే ప్రతినియమని ప్రజా పోరాటాల ద్వారానే బిజెపిని నివారించాలని కోరారు. కమ్యూనిస్టుల ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నాటినని నేటి వరకు ఇంకా దాడులు చేస్తూ హత్యా రాజకీయాలను కొనసాగిస్తున్నారని ఈ నేపథ్యంలోనే ఇటీవల ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు సామినేని రామారావును సైతం హత్య చేశారని అచ్చులతో దాడులతో కమ్యూనిస్టులు భయపడాలని వెస్లీ స్పష్టం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో పార్టీని అభివృద్ధి చేసుకోవాల్సి న బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.

**నేటికీ కొనసాగుతున్న హత్యా రాజకీయాలు : పోతినేని సుదర్శన్ రావు**

ప్రజా సమస్యలపై నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులపై ఇటు మావోయిస్టులు మరోపక్క బూర్జవ రాజకీయ పార్టీ నాయకులు నేటికీ హత్య రాజకీయాలను కొనసాగిస్తున్నారని పోతినే సుదర్శన్‌రావు ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో సామినేని రామారావుని హత్య కూడా ముమ్మాటికి రాజకీయ హత్య అని ఆ గ్రామంలో పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక బూర్జవ పార్టీ నాయకులు పథకం ప్రకారం హత్య చేశారని అన్నారు. ఎన్నికలలో ఓట్లు సీట్లు తగ్గితే తగ్గి ఉండొచ్చేమో గాని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో కమ్యూనిస్టులు ఎప్పటికీ కొలువై ఉంటారని భవిష్య త్తులో ప్రజా పోరాటాల ద్వారా పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని పోతిని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం భీష్మరావు సతిమణి భక్తుల హైమావతి సీనియర్ నాయకులు పి సోమయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, అన్నవరపు కనకయ్య, ఏ. జె. రమేష్, శ్రీరామ్ నాయక్, బుర్రి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి అధ్యక్షులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ సత్యనారాయణ, మండలపు జ్యోతి బ్రహ్మచారి ఎం.బి. నర్సా రెడ్డి, కారం పుల్లయ్య, బాలరాజు, శ్రీనివాస్, పిట్టల రవి, పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, 1పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**భక్తులతో పోటెత్తిన ఆలయాలు**

**శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు**

**దీవ్యకాంతులతో సహసదీపాలంకరణ**

ఖమ్మం కల్చరల్, నవంబర్5 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలోని శివాలయాలు బుధవారం భక్తులతో పోటెత్తాయి. గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, జాలాంజ నేయస్వామి దేవాలయం, కస్బాబజార్ వేంకటే శ్వరస్వామి ఆలయం, బైపాస్లోని ద్వారక మాయి సాయిబాబా మందిరం, సాయిప్రభ నగర్ లోని సాయిబాబా ఆలయం, వెంకటేశ్వర్ల స్వామి ఆల యం, నర్సింహస్వామి ఆలయం. కాల్వడ్డు అంజనేయ స్వామి దేవస్థానంలో, అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం తదితర ఆలయాల్లో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిపారు. దేవాలయాల ప్రాంగణం హరహర మహదేవ 3.. శంభోశంకర .. అంటూ శివనామ స్మరణతో మారుమోగాయి. తెల్లవారు జామున పుణ్యస్నానాలు చేసి దేవాలయాలను దర్శిం చారు. శివదర్శనం కోసం గంటల తరబడి భక్తులు బారులు తీరారు. ఆలయం ప్రాంగణాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బల్లలపై దీపోత్స వాన్ని నిర్వహించారు. కార్తీక దీపోత్స వంతో ఆలయాలు దివ్య కాంతులతో వెలిగిపోయ్యాయి. ఈ పర్వదినాన స్వామి





వారికి లఘు అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్ర దీపాలంకరణ (జ్యోతిర్లింగార్చన) నిర్వహించారు. భకు ణలతో ఆలయాలు కిటకిటలాడాయి. ప్రతి ఇంటి ముంగిట దీపాలను వెలిగించి బాణాసంచా పేల్చారు.

# బీజపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

**ముగ్గురు మావోయిస్టుల మృతి**

చర్ల, నవంబర్ 5 (ప్రభాతవార్త)

ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో మరోమారు కాల్పుల మోతతో దద్దరిల్లాయి. బీజపూర్ జిల్లా తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలోని అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారు. తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తూన్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో సిఆర్పిఎఫ్ డిఆర్జి ఎస్టిఎఫ్ బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో అన్నారం మరిమల్ల అటవీప్రాంతంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువైపుల నుండి హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పులలో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలతో పాటు ఆయుదాలు, పేలుడు పదార్దాలు, నిత్యావసర సరుకులను భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

# ప్రకృతి ఒడిలో జిల్లా కలెక్టర్

**కనకగిరి గుట్టల్లో ఉన్న వీరభద్రునికి ప్రత్యేక పూజలు**

**8 కిలోమీటర్ల కాలినడ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

చంద్రుగొండ, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సాధారణ పౌరునిగా బుధవారం చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామ శివారులోని (కనకాద్రి) గుట్టలను సందర్శించారు. స్థానిక బెండాలపాడు ఆదివాసీ గిరిజనుల తో కలిసి సాధారణ వ్యక్తిగా ఉదయం ఏడు గంటల నుండి అడవిలోకి, కాలినడక తో పకృతి అందాలను ఆస్వాదించుకుంటూ, గుట్టలపై గల కాకతీయుల కాలంలో కట్టిన వీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గుట్ట పై కాకతీయుల కాలంలో నిర్మించిన కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కట్టడాలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఈ కట్టడాలను మరియు ప్రాచీన కాల దేవాలయంను రక్షించుకోవడం మన బాధ్యతని, ఈ సంపదను రాబోయే తరాలకు కూడా మనం అందించాలని ఆయన అన్నారు.. త్వరలోనే ఈ అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా కనకాద్రి గుట్టపై ఉన్న వీరభద్ర స్వామి ఆలయం వద్ద, హస్తాల వీరన్న స్వామి వారి వద్ద , సమ్మక్క సారక్క గద్దల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేపిస్తానని అన్నారు. బెండాలపాడు గ్రామంలో గల వెదురుతో తయారు చేసే బ్యాంబో కస్టర్ ఆయన సందర్శించారు. గిరిజనులు తయారు చేసే వెదురు ఉత్పదలను చూసి వాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ, డిప్యూటీ కలెక్టర్ మురళి దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, మరకాల రవీందర్ రెడ్డి, నాగ, వెంకటేష్, బచ్చళ్ళ వెంకటేష్, కారం నాగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శబరిమలై అయ్యప్ప పడిపూజ మహోత్సవం.

## అయ్యప్ప శరణ ఘోష తో మారు మ్రోగిన తూతక్కలింగన్నపేట.అయ్యప్ప స్వామి పడిపూజ.. అభిషేక కార్యక్రమాలు వైభవోపేతం. భారీగా తరలివచ్చిన అయ్యప్పలు..భక్తులు.. అయ్యప్ప స్వామివారికి 25 రకాలతో అభిషేకాలు..

ఏన్కూరు,నవంబర్ 05, ప్రభాతవార్త :

కార్తీక మాసం ఆరంభంతోనే శరణం..శరణంఅయ్యప్ప అంటూ..కుల..మత..పట్టణ పల్లె..పేద..ధనిక బేధం లేకుండా అందరి నోట మారు మ్రోగే పేరు..స్వామియే శరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప అంటూ అత్యంత నియమనిష్టలతో 41రోజుల పాటు మండల దీక్షలు చేయడం..బ్రహ్మ ముహూర్త సమయములో చన్నీటి స్నానా న్ని ఆచరించడం..కటిక నేలపై శయనం..నల్లని దుస్తులు..పాదరక్షలు లేకుండా కాలి నడకన ఇలా అనేక కఠిన నియమాలు పాటిస్తున్న అయ్యప్ప స్వాములు..శ్రీ విశ్వావ సు నామ సంవత్స రే..కార్తీక మాసం..దక్షణాయనం. .శరదృతువు..శుక్లపక్షం చతుర్దశి మంగళవారం అర్ధరాత్రి ఏనుకూరు మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామ ములో హరిహర సుతుడైన శ్రీ శబరిమలై అయ్యప్ప స్వామి పడిపూజ..అభిషేక కా ర్య క్రమాలు వైభవో పేతంగా నామా వెంకటేశ్వరరావు (కన్నె స్వామి) ఇంటి దగ్గర ని ర్వహించారు.అయ్యప్పల దైవాభిషేక సన్నిధిలో భక్తులతో పులకించిపోయింది.అ య్యప్ప నామస్మరణతో..కోదాడ భాస్కర్ స్వామి పాటల బృందం ఆధ్వర్యంలో అ య్యప్ప పాటలు ఏరువాకతో..అభిషేక ప్రియుడైన హరుడు..అలంకార ప్రియుడైన హరిసుతుడు..మణికంఠుని సేవలో తూతక్క లింగన్నపేట గ్రామమంతా పులకరించి పోయింది.డప్పు దరువులతో..కంజర వాయిద్యాలు..తాళ్ల భజనలతో ఆప్రాంతం అంతా దేవదేవుడు అయ్యప్ప స్వామి నామస్మరణతో తన్మయం చెందింది.అయ్య ప్ప నామస్మరణతో పాటు గణనాథుడు..నాగరాజు..విష్ణుమూర్తి..బెజవాడ కనకదు ర్గమ్మ..వెంకటేశ్వర స్వామి..కుమారస్వామి,అయ్యప్ప స్వామి తదితర ముక్కోటి దే వతల పాటలన్నీ అందరినీ భక్తి సాగరంలో పాటల బృందం ఆధ్వర్యంలో ముంచేత్తా యి.శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి పడిపూజ భక్తులను ఆధ్యాత్మిక ఆనంద డోలిక లలో ముంచెత్తింది.నామా వెంకటేశ్వరరావు కన్నెస్వామి స్వగృహములో..బండారు కేశవరావు గురుస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు అయినవల్లి వెంకట పణిశర్మ అచ్యుత శర్మ..అయ్యప్పస్వామి మహా పడిపూజను శాస్రోత్తముగా అంగరంగ వైభ వంగా నిర్వహించారు.ఈపడిపూజను తిలకరించేందుకు ఏన్కూరు మండలంతో పా టు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు1000 మంది అయ్యప్ప స్వా ములు భారీగా తరలి వచ్చారు.మూడుగంటల పాటు నిర్వహించిన గానా మృతం అందరి మదిలో ఆధ్యాత్మ శక్తిని పెంపొందించాయి..అంబారావే దుర్గంబరావే..శివ తాండవం..గరళ కంట..గణపతి సోదరా..తీగ నాగన్న ఉయ్యాల అంటూ తదితర ఎన్నో పాటలతో భక్తులు తన్మయత్వము చెందారు.భాస్కర్ స్వామి ఆలపించిన అ య్యప్ప గీతాలు ఆధ్యాత్మిక చింతను కలిగించాయి.అయ్యప్ప స్వామి18.మెట్లను వివిధ పూల మాలలతో..గజమాలతో అలంకరించి..అరటి బొదెలు..వివిధ రకాల పు ష్పాలతో దేవత మూర్తులు కొలువు తీరిన అయ్యప్ప పడిని శోభాయ మానంగా తీ ర్చిదిద్దారు.ముందుగా గణపతి..కుమారస్వామి..అయ్యప్పస్వామి విగ్రహాలను మం గళ వాయిద్యాల నడుమ ప్రతిష్టించి..కలశం పూజలు..లక్ష్మీ మ్రదేవివెంకటేశ్వర స్వామి పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పెరుగాభిషేకం..చక్కె రభిషేకం..విబుదాబిషేకం..గంధం అభిషేకం..పన్నీరు అభిషేకం..పూలాభిషేకం..కన కాభిషేకాలతో పాటు..వివిధ నవరసాలతో కూడిన25 రకాల పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలతో పాటు వివిధ రకాలపూలతో పూలాభిషేకం నిర్వహించారు.మహా మం గళ హారతితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దైవానికి సమస్త అభిషేక కార్య క్రమాలు నిర్వహించారు.పడిపూజ కార్యక్రమంలో భాగంగా..ముఖ్య ఘటమైన అ య్యప్ప స్వామి18 మెట్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నామా వెంకటేశ్వరరావు( కన్నె స్వామి) పదునెట్టాంబడి పై ఉన్న పెద్ద కర్పూర హారతి బిల్ల లను వెలిగించడంతో ఒక్కసారిగా స్వాములు..భక్తులు నుండి ఓం స్వామియే శర ణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప స్వామి అంటూ..నామ స్మరణతో ఆప్రాం తమంతా మారు మ్రోగింది.అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక ఉయ్యాలలో పవళింపు సేవతో భక్తి గీతాలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.మొదటి నుంచి చివరి వరకు సాగిన పడిపూజ మహోత్స వం వైభవంగా సాగింది.భారీగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములకు..భక్తులకు అల్పాహారం ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గురుస్వాములు..అయ్యప్పలు..వేద పండితులు అయినవల్లి వెంక ట పణి శర్మ..అచ్యుత శర్మ ,భక్తి మండలి..గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## లంకాల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

ఏన్కూరు,నవంబర్ 05, ప్రభాత వార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకాల దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షి స్తూ బోర బండ డివిజన్ లో పీవీఎన్ మాధవ్ తో పాటు బీజేపీ నాయకులు..లంకాల దీపక్ రెడ్డిని గెలిపించగలరని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ..బీజేపీ ని గెలిస్తేనే తెలంగాణలో అభివృద్ధి కార్యక్ర మాలు సాగుతాయని కనుక బీజేపీని గెలిపిస్తే తెలంగాణని అభివృద్ధి పథంలో నడి పిస్తామని అని అన్నారు.పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం..రెండేళ్లగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేసి ఎలా పబ్బం గడుపుకుంటున్నాయో అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ..టిఆర్ఎస్ ల ను ఉపఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే బీజేపీ నే ఏకైక ప్రత్యామ్నాయమని..స్థానికంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే పార్టీ అభ్యర్థి శ్రీ లంకాల దీపక్ రెడ్డిని గెలిపించాలని గెలిపిం చాలని ఓటర్లను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బోరబండ ఇంచార్జ్ మార్తినేని ధర్మన్న,జిల్లా నాయకులు మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్,బీజేపీ రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ ప్రతాప్, నంబూరు రామలింగేశ్వరరావు, ఈవివి రమేష్, ఖమ్మం అసెంబ్లీ మాజీ కన్వీనర్ మేకల్ నాగేందర్,బీజేపీ ఖమ్మం జిల్లా ఉ పాధ్యక్షులు నకరికంటి వీరభద్రం,వీరవెల్లి రాజేష్జి,ల్లా నాయకులు వేమనవేణు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు

కారేపల్లి నవంబర్5 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారంమండల కేంద్రమైన కారేపల్లి లో గల శివాలయం పెద్దమ్మ తల్లి దేవాలయాలు భక్తులతో కిటికీటలాడింది. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో తరలివచ్చి శివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తులు పవిత్ర స్నానాలు చేసి శివారాధన, దీపారాధన,కార్తీక నోములు నిర్వహించారు.హిందూ సంప్రదాయంలో కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైనదిగా చెప్పుకుంటారు.ఈ రోజున శివుడికి భక్తులు ప్రత్యేక





పూజలలతో ఆలయాలు దీపకాంతులతో వెలిగిపోతాయి,శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగుతాయిఅనంతరం దీప వత్తులతో దీపాలను వెలిగించడం వంటి వైదిక కార్యక్రమాలలో భక్తులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేకంగా శివకేశవ పూజలను నిర్వహిస్తారు.కార్తీక పౌర్ణమి రోజు నదీ తీరాల్లో పవిత్ర స్నానం చేసిఉపవాసం ఆచరిస్తూ,దీపారాధన జరిపితే చాలు,శివుని కటాక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతున్నారు.ఆలయ అర్చకులు భక్తుల పేరుతో అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గోవులు సకల దేవతా స్వరూపం

### డాక్టర్ కాపా మురళీకృష్ణ

వైరా టౌన్ నవంబర్ 5 (ప్రభాత వార్త);;

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైరా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గోశాలకు గోవును జోన్ చైర్మన్ లయన్ చింతోజు నాగేశ్వరరావు సీత కుటుంబ సభ్యులు బుధవారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో" సత్య సాయి బాబా గోశాల నిర్వాహకులకు సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు కు అందించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గోవు



సకల దేవత స్వరూపమని సమస్త దేవతలంతా గోవులోనే కొలువై ఉంటారని.ఈ కారణంగానే గోమాతను పూజించడం వలన సకల దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుందని పేర్కొన్నారు. శక్తి స్వరూపిణి అమ్మవారు" తర్వాత గో మాత అని పిలిపించుకునే ఏకైక జీవి ఒక ఆవు మాత్రమే అని తెలిపారు. గోవును దానం చేయడం వలన జన్మజన్మల పాపాలు హరించవేయబడతాయని అన్నారు.కార్తీక పౌర్ణమి రోజున నాగేశ్వరావు కుటుంబ సభ్యులు గోవును దానం చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు.అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపూడి వృద్ధాశ్రమంలో పోలు వెంకటేశ్వరరావు సతీమణి సుధారాణి వర్ధంతి సందర్భంగా 25 మంది వృద్ధులకు మఫ్లర్స్ ను అందించారు. ఈ కార్యక్రమాల్లో విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, అబ్బూరి రమేష్, ఏపూరి రాజారావు, సత్యసాయి సేవా సమితి సభ్యులు కే భాస్కర్ రావు, ఎస్ ఎస్ కుమార్, డాక్టర్ ఉమా, బి రత్నం, రుద్రాక్ష నరసింహ చార్యులు, పి నాగేశ్వరరావు, కె ప్రవృత్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీస్తు జయంతి 2025 జూబిలీ వేడుకలు.

కొనిజర్ల నవంబర్ 5 ప్రభాత వార్త:

మండల పరిధిలో తనికెళ్ల గ్రామంలోని సెయింట్ అలోసియస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల ఆవరణలో నూతన ఒరవడి దిశగా తెలుగు శ్రీ సభ క్రీస్తు జయంతి 20 25 జూబ్లీ వేడుకలు వైరా డిన్ తనికెళ్ల విచారణ గురువులు తుంపాటి అగస్టిన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పీఠాధిపతులు మహాగణ సగిలి ప్రకాష్ డిడి పాల్గొని మాట్లాడుతూ యేసుక్రీస్తు భూలోకానికి వచ్చి నేటికి 2025 సంవత్స రాలు పూర్తిఅవుతున్న సందర్భంగా, జూబిలీ వేడుకలు నిర్వహించటం జరుగుతుందని, యేసుక్రీస్తు ప్రభువు చూపిన మార్గంలో నడుచుకోవాలని, క్రైస్తవులందరూ ఒకరినొకరు ప్రేమ, దయా, కరుణ,ఐక్యతతో మెలుగుతూ, పశ్చాత్తాపము కలిగి ఉండాలని సూచించారు. విచారణ సంఘాలను స్వయం సంపత్తి గల సంఘాలుగా అభివృద్ధి చేసుకొనేలా తగిన మార్గాలు ఎంచుకోవాలని, తెలుగు శ్రీ సభలో యువత భాగస్వామ్యం కావాలని, మహిళలు కీలకపాత్ర వహించాలని కోరినారు. కార్యక్రమంలో వైరా విచారణ కర్తలు ఫాదర్ మాదాను రాజు, ఖమ్మం పీఠం కోశాధికారి ఫాదర్ సూరేపల్లి ఐజాక్, కరుణగిరి పుణ్యక్షేత్ర సారథులు,నేత్రాసన చాన్సి లర్ ఫాదర్ జ్వనేస్, పెద్దగోపతి విచారణ గురువులు కిన్నెర రమేష్, క్రీస్తు జ్యోతి కళాశాల ప్రిన్సి పాల్ ఫాదర్ కొరవి థామస్, పునీత అలోసియస్ హై స్కూల్ ప్రిన్సి పల్ సిస్టర్ వేమగిరి మేరీ, పలు ప్రాంతాల విచారణల గురువులు,కన్యశ్రీలు,, ఉపదేషులు, విశ్వాసులు, ప్రజలు పాల్గొన్నారు.





# ఎల్లన్న డప్పు.. మూగబోయింది..

## ఆ ఊరు కన్నీంటి పర్యాంతమయ్యింది..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఇన్నోళ్లేవరో.. ఇనన్నోళ్లవరో.. మన ఊరు సావడికాడికి రేపు భూముల నిజానిర్దారణ కోసం జిల్లా నుంచి పెద్ద సార్లు వస్తుర్రు హహో.. అంటూ ఇంటిపేరు వంతుడుపుల ఐలయ్య అయిన డప్పు ఎల్లయ్యగా 50 సంవత్సరాల పాటు ఆ ఊరిలో ప్రభుత్వం తరుపున రేషన్ బియ్యం, కిరోసిన్, చెక్కర వచ్చిన రెవెన్యూ అదికారులు, తహసిల్ పన్నులు వసూలు చేయడానికి వచ్చిన, కరెంట్ బిల్లు కోసం విద్యుత్ సిబ్బంది వచ్చిన, గ్రామంలో ఆరోగ్య శిభిరం జరిగిన అందరికి సాయంత్రం పూట రెండు మూడు గంటల పాటు డప్పు మోగిస్తూ ఊరి ప్రజలకు సమాచారం అందించే డప్పు ఎల్లయ్య (85) బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో చోటు చేసుకోవడంతో ఆ ఊరిలోని సబ్బండ వర్గాల ప్రజలు కన్నీంటి పర్యాంతం కాగా, ఎల్లన్న డప్పు మూగబోయింది. కార్తక పౌర్ణమి పర్వదినాన గ్రామంలో డప్పు ఎల్లన్న ఇక లేడు అన్న వార్త గ్రామంలో దావనంగా వ్యాపించింది. ఎల్లయ్య మృతికి వందలాది గ్రామస్తులు ఆయన ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూల చల్లి



నివాళులు అర్పించారు. ఆ గ్రామానికి గతంలో గ్రామ సర్పంచులుగా పనిచేసిన పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిన్నక్క విజయరెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్‌లు వారి ప్రగాఢ సంతాపం తెలుపగా, హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి మొలుగూరి సరోజన ప్రభాకర్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డిలు ఎల్లన్న మృతికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. సమాజంలో సమాచార వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో సామాజిక మాద్యమాల ద్వారానే క్షణకాలంలో సమాచారం ఖండంతారాలు దాటి పోతుంది. మృతునికి భార్య మధునమ్మ, ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. 50ఏళ్లుగా డప్పు ఎల్లయ్య లాంటి సమాచార వ్యవస్థ రేపు రానున్న తరానికి డప్పు చప్పుడు శాశ్వతంగా ముగిపోయినట్లేనని గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.

# మనస్సున్న మీరు.. సూపర్ పోలీసులు అన్న..

## రైతుకు అండగా నిలిచిన జమ్మికుంట పోలీసులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో ఎక్కడ చూసిన రాజకీయ పార్టీల నోటి నుండి అన్ని వర్గాల పౌరుల నుండి జై జవాన్.. జై కిసాన్ అన్న గొప్ప పదాలు ఉచ్చరిస్తూ ఉంటారు. అవి ఎక్కువ శాతం లిప్ సంపతీకే పరిమతమై పోతున్నాయి. ఇక్కడ అలా కాదు సుమా.. జమ్మికుంట పోలీసులు మనసున్న సూపర్ పోలీసులు అనిపించుకున్నారు.. వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంట మండలానికి చెందిన రాజేందర్ అనే రైతు తనకు అంతంత మాత్రంగా పండిన వరిధాన్యాన్ని ట్రాకర్‌లో బస్తాలో నింపుకుని బుధవారం 10 గంటల సమయంలో జమ్మికుంటకు వస్తున్న తరుణంలో ట్రాక్టర్ అదుపుతప్పి పట్టణంలోని ప్లైఓవర్ బ్రిడ్జిపై బస్తాలు పడిపోయి వరిధాన్యం చెల్లచెదురైపోయింది. ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యం ట్రాక్టర్ ప్రమాదం వల్ల నేలపాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఆ రైతుకు జరిగిన సంఘటనలో అటుగా వెళ్తున్న సిఐ రామకృష్ణ, ఎస్సై సతీష్‌లు సిబ్బంది చూసి తక్షణమే స్పందించారు. కాకీ బట్టలు వేసుకున్న కర్కషం గల పోలీసులమే కానీ, బురద నుండి బుక్కెడు బువ్వ తీసి సమాజానికి పెట్టే రైతన్న బ్రిడ్జిపై ఉన్న సన్నివేశం పోలీసుల గుండెను కదలించింది. ఆ వెంటనే ఎస్సై సతీష్, మరో పోలీస్ రైతుతో కలిసి నేలపాలనై వరిధాన్యాన్ని అరగంటపాటు శ్రమించి తిరిగి బస్తాల్లో నింపి మరో ఆటో ట్రాలీ తీసుకువచ్చి స్వయంగా పోలీసులే వ్యాన్‌లో బస్తాలు నింపిన సంఘటన జమ్మికుంట పట్టణంలో ప్రజల చేత మీరు సూపర్ పోలీసులు అన్న.. నిజమైన మానవత్వం మీలో ఉందన్న.. రైతులకు అండగా నిలిచిన పోలీసులను పట్టణ ప్రజలను శభాష్ పోలీస్ అంటూ వెయ్యినోర్ల పొగుడుతున్నారు.





# వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:


కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో, పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆచరించుకున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును నోముకుంటే ఎంతో మంచిదే అని భావన హిందువులలో కలదు. ఈ నేపథ్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను దేవాలయ ప్రాంగణంలో పలు జంటలు వేద పండితులు సూచించిన విధంగా సాంప్రదాయబద్ధంగా వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు సత్యనారాయణ వ్రతం యొక్క ప్రాశస్త్యాన్ని, జరుపుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, లాభాలను సోదాహరణంగా వివరించారు. సత్యనారాయణ వ్రతం అనంతరం మహిళలు, వేద పండితులు మంగళహారతులు ఆలపించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతాలను ఆచరించి వారు తమ కోర్కెలను స్వామికి విన్నవించి నెరవేరాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. సత్యనారాయణ వ్రతం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

పవిత్ర కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఆయా గ్రామాల్లో గల వాగులు, వంకలలో స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ఆయా దేవాలయాలతో పాటు గృహాల్లో దీపాలను వెలిగించి మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గ్రామాల్లో వెలుగుల సందడితో విరజిల్లాయి.



# పాత లింగాల చెరువు కట్ట దెబ్బ తినకుండా చర్యలు వేగవంతం

## 80 మీటర్ల అలుగు తొలగింపు చెరువు అలుగు

## నీటిని బయటికి విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల చెరువు కట్ట దెబ్బ తినకుండా ఇరిగేషన్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన అన్ని చర్యలను వేగవంతం చేశారు. తుఫాన్ ప్రభావం, అధిక వర్షాలతో చెరువులోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ఉధృ తంగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో అలుగు సమీపంలో చెరువు కట్ట కృం గింది. దీంతో రైతులు, గ్రామస్తులు ఆందో ళనకు లోనయ్యారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్



రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, రైతులు చెరువు కట్ట వరద నీటి తాకిడితో తెగిపోయే ప్రమాదం ఉందని ఇరిగేషన్ అధికారు లు, మండల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ. రవీందర్, ఎస్ఐ పి. సతీష్, ఇరిగేషన్ ఈఈ కృష్ణ, ఎస్సీ ఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ భూక్య శంకర్, ఏ ఈఈ శ్యామ్ చెరువును సందర్శించి కృంగిపోయిన కట్టను పరిశీలించారు. కట్ట దెబ్బ తినకుం డా రైతులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టారు. జెసిబిని వినియోగించి 80 మీటర్లు పొడవునా అలుగును తొలగించి అలుగు నీటిని బయటికి విడుదల చేశారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీస్, రెవిన్యూ, ఐబి అధికారులు చెరువు కట్టపై రాకపోకలను నిలిపివేశారు. రోడ్డును మూసివేశారు. వాహనదారులు చెరువు కట్ట పై ప్రయాణించవద్దని కోరారు. తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఐబి డీఈ శంకర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ తదితరులు అప్రమత్తంగా ఉండి రైతులు, గ్రామస్తులను అప్రమత్తం చేసి ఎప్పటిక ప్పుడు కట్టను, అలుగు ప్రాంతంను పరిశీ లిస్తున్నారు. జోరుగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా చెరువు కట్ట దెబ్బ తినకుండా రైతులకు నష్టం వాటిల్లకుం డా చెరువు వద్ద మకాం వేసి తగు చర్య లు తీసుకుంటున్నారు. దీంతో చెరువు కట్ట కు ప్రమాదం లేకుండా వారు చూశారు.

# వైభవంగా కార్తీక దీపోత్సవం

## రామకృష్ణాపురం హనుమాన్ దేవాలయంలో సహస్ర దీపాలంకరణ

కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి సందర్భంగా కామేపల్లి మండలం లోని వివిధ దేవాలయాల్లో దీపోత్స వంను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో బుధ వారం జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి దేవాలయాలకు భక్తులు చేరుకొని దీపాలు వెలిగించారు. రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో వివిధ రూపాల్లో అలంకరించి సహస్ర ప్రమిదలు ఏర్పాటు చేసి దీపాలు వెలిగించారు. అదే విధంగా ఊట్కూరు రామలింగేశ్వరస్వామి దేవాల యం, పండితాపురం శివాలయంతో పా టు వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. ఒక వైపు భగవన్నామ స్మరణ చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. ఓంకార నామాలతో ఆల యాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమం లో ఆర్కే పురం ఆలయ కమిటీ చైర్మన్ అమిరినేని వెంకటేశ్వర్లు భారతమ్మ దంపతులు, అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, బైరోజు శ్రీనివా సచారి, పెరుగు సైదులు, కోటగిరి రాము, భాగం రంగారావు, జర్పల రామారావు, పోలూరి రామచంద్రయ్య, పోలూరి కళావతి, కొమ్మినేని భద్రయ్య, సత్యనారాయణ, నాగుబండి హనుమంతరావు, నగేష్, మేకల నాగేశ్వరరావు, పూర్ణచారి, ఏవూరి రామారా వు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

